www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 మంగళవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 26, నవంబర్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 6 సంచిక: 177, పేజీలు: 12, వెల: రూ.5/-



## రేవంత్ రెడ్డిది రోజుకో మాట పూటకో వేషంగా మారింది

- అదానీ గ్రూప్ నుంచి వచ్చిన వంద కోట్ల చెక్కు తిరిగి ఇవ్వడంపై తీవ్ర విమర్శ
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 25: మధ్య కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు సోయి లేకుండా, ఎజెండా లేకుండా కేవలం హెడ్లైన్స్ కోసం మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి తనపదవికి దిగజారి రోజుకోమాట మాట్లాడుతున్నారని వెంకటేశ్వర్లు మండిపడ్డారు. సోమవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లేముందు ఇష్టానుసారంగా మాట్లాడిండు. ఎందుకంటే రేవంత్ రెడ్డి మీద రాహుల్ గాంధీ గరంగరం ఉన్నడు.

అదానీ దగ్గర తీసుకున్న రూ.100కోట్ల చెక్ ను వాపస్ ఇస్తున్న అని చెప్పిండు. ఎవరికి భయపడి చెక్ వాపస్ చేశారో రేవంత్ రెడ్డి చెప్పాలని కాసం డిమాండ్ చేశారు. అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ఎందుకు భయపడలేదు. చెక్ వాపస్ ఇవ్వకపోతే రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వనని చెప్పాడా..? అంటూ ఆయన ప్రశ్నించారు. అదానీ, మోదీ మీద కాంగ్రెస్ సోకాల్డ్ నాయకులు రకరకాల మాటలు మాట్లాడుతున్నారు. చట్టానికి ఎవరూ కూడా మిగతా..2లో

## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం



- కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు): కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, మిగతా..2లో

## హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్



హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు): జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూకేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు మిగతా..2లో

## సీఎం పీఠంపై వీడని ఉత్కంఠ





- సీఎం రేసులో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే

ముంబై, నవంబర్ 25 (వెలుతురు): మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి అనూహ్య విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. మిగతా..2లో





## అదానీ గ్రూప్ 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నాం..!

- స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి
- అదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
- ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ ప్రకటన

హైదరాబాద్,నవంబర్ 25(వెలుతురు): అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. మిగతా..2లో

## పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలి

### ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి



- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినోత్సవం
- పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,నవంబర్25(వెలుతురు): ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. మిగతా..2లో

### రేపటికి వాయిదాపడ్డ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 25 (వెలుతురు): పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

## 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?



- అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?
- అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు): సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పై మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 మిగతా..2లో



## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయ్..!

- మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు
- రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు): అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం మిగతా..2లో

## రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి



హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు): తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మిగతా..2లో



## కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

- ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కళాశాలకు బాసట
- రూ.4 కోట్ల విరాళం ఇచ్చిన దొడ్ల డైరీ

హైదరాబాద్,నవంబర్25(వెలుతురు): పీవీ నరసింహారావు తెలంగాణా పశువైద్య విశ్వ విద్యాలయ పరిధిలోని మిగతా..2లో



## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెరిగిన చలి తీవ్రత
- పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్,నవంబర్25(వెలుతురు): తెలంగాణ చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో 10 మిగతా..2లో

## ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

- 3.8 లక్షల మందికి పైగా దరఖాస్తు
- జనవరి 22 నుంచి జేఈఈ మొదటి సెషన్ పరీక్షలు



న్యూఢిల్లీ, నవంబర్ 25 (వెలుతురు): దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. మిగతా..2లో

## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్

**మొదటిపేజీ తరువాయి..**

వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు చెలికాని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయంపై సందిగ్ధం నెలకొన్నది.

## సీఎం పీఠంపై వీడని ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి..**

అయితే, ఇప్పుడు సీఎం ఎవరన్నది..? ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ముఖ్యమంత్రి పదవికోసం దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే ఇద్దరూ పోటీ పడుతున్నారు. దీంతో ఎవరు సీఎం అవుతారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. మహా తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కే అజిత్ పవార్ మద్దతు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం జరిగిన సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 288 సీట్లకు మహాయుతి కూటమి 235 సీట్లు నెగ్గి విజయాన్ని కైవసం చేసుకుంది. అందులో బీజేపీ 132 సీట్లతో ప్రధాన పార్టీగా ఆవిర్భవించింది. అయితే అధికారం చేపట్టడానికి 145 మ్యాజిక్ ఫిగర్ కాగా, బీజేపీ దానికి ఎంతో దూరంలో లేదు. ఈ నేపథ్యంలో బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అవుతారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే సీఎంగా షిండేనే కొనసాగించాలని శివసేన కోరడం గమనార్హం. ఈ సస్పెన్స్‌కు 24 గంటల్లో తెరపడే అవకాశం ఉంది. మరోవైపు మహారాష్ట్ర సీఎం ప్రమాణస్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు తెలియజేశాయి. మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం సోమవారం ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయని శివసేనకు చెందిన మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు. తొలి విడతలో ముఖ్యమంత్రితో పాటు 21 మంది మంత్రులతో ప్రభుత్వం కొలువుదీరనున్నదని విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యమంత్రితో పాటు వీరు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి మినహా మరో 43 మందికి మంత్రివర్గంలో చోటు కల్పించవచ్చు. ఇందులో బీజేపీ నుంచి 21, శివసేన (షిండే) పార్టీ నుంచి 12, ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీ నుంచి 10 మందికి మంత్రులుగా అవకాశం లభించవచ్చని తెలుస్తున్నది.

# అదానీ గ్రూప్ 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నాం..!

**మొదటిపేజీ తరువాయి..**

నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు.



అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.

అయితే తాను 28సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

# పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలి

**మొదటిపేజీ తరువాయి..**

పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.

మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19-9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయ్..!

**మొదటిపేజీ తరువాయి..**

ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు



తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్లచట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తు చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.

### ఫార్మా విలేజ్ ఎవరి కోసం.....

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

**మొదటిపేజీ తరువాయి..**

కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ యాజమాన్యం రూ. 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ ప్రతినిధి బీ.వీ.కే. రెడ్డి విశ్వవిద్యాలయ ఉప కులపతి అయిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యాసాచి ఘోష్‌కు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అందించారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర , బాలికల వసతి గృహాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు, రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణంలో సుందరీకరణ, మినీ డైరీ ఎలాంట్ ఏర్పాటు, ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని అఇక్ష శ్రీ బీ.వీ,కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, మాట్లాడుతూ కళశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దొడ్ల డైరీ యాజమాన్యం ను, చైర్మన్ శ్రీ సునీల్ రెడ్డి,సంస్థ బి .వీ. కే రెడ్డి లను అభినందించారు. ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో కోర్సును ప్రారంభించే అవకాశం ఉంటుందని విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల నైపుణ్యము కూడా పెరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ తెలిపారు.

## 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

**మొదటిపేజీ తరువాయి..**

కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు.

అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు.

అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు.

ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

**మొదటిపేజీ తరువాయి..**

మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పు తుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి)ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు.

వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినం దనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

**మొదటిపేజీ తరువాయి..**

డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా చలి పిడుగు భయపెడుతోంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ దారుణంగా పడిపోయాయి. రాత్రి చలి వణికిస్తుంటే ఉదయం పొగమంచు మరింత భయపెడుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చలి, పొగమంచు కార ణంగా కాలుష్య తీవ్రత కూడా హైదరాబాద్‌లో విపరీతంగా పెరిగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షావరణం ఉంటే తెలంగాణలో మాత్రం ఎముకలు కొరికే చలి ఇబ్బంది పెడుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం చలి తీవ్రత పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతుంది. తమిళనాడు శ్రీలంక తీరం వైపునకు వెళ్లి అక్కడ మరింత బలపడబోతోంది. ప్రస్తుత అల్పపీడన ప్రభావం కొంత వరకు కోస్తా ఆంధ్రపై కనిపిస్తోంది. ఆకాశం మబ్బులు పట్టి ఉంది. ఇది వాయుగుండంగా మారితే బుధవారం నుంచి శనివారం వరకు వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. శ్రీలంక సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్న అల్పపీడనం దక్షిణ కోస్తాపై ప్రభావం చూపబోతోంది. ఈ సాయంత్రం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తాతోపాటు రాయలసీమపై కూడా ప్రభావం ఉంటుంది. వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది. వర్షాలతోపాటు బలమైన గాలులు కూడా వీస్తాయి. దీంతో చలి తీవ్రత మరింతగా పెరగొచ్చు. సముద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు కారణంగా మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. నాలుగు రోజుల పాటు సముద్రంపై అల్పపీడన ప్రభావం తీవ్రంగా ఉంటుందని అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. రైతులు కూడా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

## ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

**మొదటిపేజీ తరువాయి..**

అక్టోబర్ 28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి. నవంబర్ 22 నాటికి దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. కానీ, గత ఏడాది తో పోల్చితే ఈసారి స్వల్పంగా దరఖాస్తులు తగ్గినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఎన్టీఏ ఇంకా వెల్లడించలేదు. అయితే, జేఈఈ జనవరి సెషన్ పరీక్షలు 2025 జనవరి 22 నుంచి 31 వరకు జరగనున్నాయి. రెండవ సెషన్ ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ఉంటుంది. అడ్మిట్ కార్డులు 2025 జనవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది జేఈఈ పరీక్షలో కొన్ని మార్పులు చేసారు. 2020 కోవిడ్ సమయంలో జేఈఈ సెక్షన్ Bలో ఉన్న ఐచ్ఛిక ప్రశ్నల విధానాన్ని తొలగించి, 10 ప్రశ్నలకు బదులుగా 5 ప్రశ్నలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించారు.అలాగే, న్యూమరికల్ వాల్యూ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ విధానం ప్రవేశ పెట్టారు. అంటే, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నల మాదిరిగానే ఈ ప్రశ్నలకు తప్పుల కోసం మార్కుల కోత ఉంటుంది. అదే విధంగా, వయోపరిమితి గురించి సడలింపులు తీసుకున్నారు. ఇప్పుడు 12వ తరగతి అర్హత ఉన్న ఎవరైనా వయసుతో సంబంధం లేకుండా ఈ పరీక్షకు దరఖాస్తు చేసు కోవచ్చు. ఈ ఏడాది, జేఈఈ పరీక్షా నగరాల సంఖ్యను 300 నుంచి 284కు తగ్గించారు. అంతేకాక, ఇతర దేశాల్లోని పరీక్ష కేంద్రాల సంఖ్యను 24 నుండి 14కు కుదించారు. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, హాంకాంగ్‌లోని పరీక్ష కేంద్రాలు తొలగించి, బహ్రెయిన్, జర్మనీ, ఇండోనేషియా, యుఏఈ లలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## రేవంత్ రెడ్డిది రోజుకో మాట
# పూటకో వేషంగా మారింది

మొదటిపేజీతరువాయి..

చుట్టాలుకారని భారతీయ జనతా పార్టీ స్పష్టంగా చెప్తోందని కాసం చెప్పారు. దోషులెవరైనా చట్టప్రకారం శిక్షపడుతుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సత్యం కేసును ఎవరైనా ఆపగలిగారా.? యూపీఏ ప్రభుత్వంలో సహారా కేసులో సుబ్రతా రాయ్ కి శిక్ష పడకుండా ఎవరైనా ఆపగలిగారా..? చట్టం ముందు దోషులుగా తేల్చలేదా..? అని వెంకటేశ్వర్లు ప్రశ్నించారు,

కాంగ్రెస్ నాయకులు చట్టం గురించి తెలియకుండ మాట్లాడుతున్నారా..?

రూ.12వేల కోట్ల ప్రాజెక్టును కూడా రద్దు చేస్తున్నారా రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని కాసం డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ముచ్చర్ల ఫార్మాసిటీని రద్దు చేస్తున్నారా..? ఫార్మాసిటీని రద్దు చేయకపోతే నాపేరు రేవంత్ రెడ్డే కాదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పినవ్ కదా అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లగచర్ల ఘటన పైన సీపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశిర రావు, సీపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీడియాతో మాట్లాడించే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పీసీసీ ప్రెసిడెంట్ ఎక్కడికి పోయింద్రు అంటూ మండిపడ్డారు. లగచర్లలో ఫార్మా కంపెనీ కాదు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని మళ్లీ మాటమార్చిండు. బాధ్యతారాహిత్యంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. రాష్ట్రంలో పోలీసులే ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అవన్నీ మరచిపోయి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల మీద ఇష్టానుసారంగా మాట్లాడిండంటు కాసం మండిపడ్డారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ 16స్థానాలకే పరిమితమైంది. ఒక జాతీయపార్టీ తోకపార్టీగా మారిపోయింది. ఒవైసీ బ్రదర్స్ ని బ్రతిమిలాడుకొని నాందేడ్ పార్లమెంటు సీటు గెలిచింద్రు. మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని బట్టలో చెప్పులుకట్టి కొట్టిర్రు.

ఇకనైనా రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రజలకు మంచి చేయండి. దొంగమాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరని హితవు పలుకుతున్నామనీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మహారాష్ట్రలో పట్టిన గతే పట్టిస్తమని హెచ్చరిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు.

## కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రాచాల

**వెలుతురు చిన్నచింతకుంట మండలం నవంబర్ 25:** మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామిని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దర్శించుకున్నారు. సోమవారం దర్శనానికి వచ్చిన రాచాలకు ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి స్వాగతం పలకగా ఆలయ పూజరులు ప్రత్యేక పూజలు చేసి శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కురుమూర్తి స్వామి ఆలయానికి తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే దృడ సంకల్పంతో ఉన్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే రూ.110 కోట్లతో ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి శంకుస్థాపన కూడా చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, శివశంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్‌గా
# డా. వెన్నెల బాధ్యతల స్వీకరణ

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:** రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గా గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలబాధ్యతలు స్వీకరించారు. సోమవారం మాదాపూర్‌లోని



సాంస్కృతిక సారథి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సినీ నటుడు ఆర్, నారాయణ మూర్తి, విమల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తదితరులు హాజరయ్యారు



ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం కల్పించడంతో పాటు సమాజాన్ని జాగృతం చేయడంలో వెన్నెల సారధ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కృషి చేయాలని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక ఔనత్యాన్ని ఇనుమడించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. డా.వెన్నెల నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారధి మరింత బలోపేతం కావాలని అకాంక్షించారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా గాయకుడు గద్దర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ కోసం అహర్నిషలు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న ఆయన కూతురు డా. వెన్నెలను సాంస్కృతిక కళా సారధి చైర్ పర్సన్ గా నియమించి... సముచిత స్థానం కల్పించారని తెలిపారు. డా.వెన్నెల సారధ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆట, పాటకు ఆదరణ దక్కలేదని, కళాకారులకు సరైన గుర్తింపు దక్కలేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో కళాకారులందరికి సముచిత గౌరవం లభిస్తున్నందని వెల్లడించారు.

## ఉపాధి సొమ్ము కేంద్రానిది..
# కాంగ్రెస్ విజయోత్సవాలు చేసుకోవడమా?

- ఏడాది పాలనలో కాంగ్రెస్ సాధించిందేమీ లేదా?
- ఉపాధి పనుల ప్రారంభోత్సవంలో 'ప్రధాని' ఫోటో పెట్టాల్సిందే
- కేంద్ర నిధులతో అమలయ్యే పథకాలన్నింట్లోనూ ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేనిపక్షంలో కాంగ్రెస్ తీరును అడుగడుగునా ఎండగడతాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరిక



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నవంబర్ 26న అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడం ఆశ్చర్యంగా ఉంది. గ్రామాల్లో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు 90 శాతం నిధులిస్తోంది ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోని మొక్కల పెంపకం, రైతు వేదికలు, వైకుంఠధామాలు, రోడ్ల నిర్మాణం వంటివన్నీ కేంద్రం ఇస్తోన్న ఉపాధి హామీ పథకం నిధులతో జరుగుతున్నవే. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవి తమవిగా చెప్పుకుంటూ ఏడాది పాలనా విజయోత్సవాల పేరుతో ఉపాధి పనుల ప్రారంభించాలని ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. సొమ్ము కేంద్రానిదైతే... సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్నట్లుగా కాంగ్రెస్ తీరు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిందేమీ లేక కేంద్రం నిధులతో అమలవుతున్న ఉపాధి పనులను విజయోత్సవాలుగా ప్రారంభించుకోవడం సిగ్గు చేటు.

నరేంద్ర మోదీ పాలనలో ఉపాధి కూలీలకు సమున్నత లబ్ది చేకూరుతోంది. యూపీఏ హయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి దూరమైతే.. ఎన్‌డీఏ పాలనలో కోట్లాది మందికి వరంగా మారింది. గత పదేళ్లలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్క తెలంగాణలోనే దాదాపు రూ.30 వేల కోట్ల మేరకు కేటాయించి గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే. ఇంత గొప్ప పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకునేలా గొప్పగా ప్రకటనలు చేసుకోవడం సిగ్గుచేటు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఉపాధి హామీ పథకం పనుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో తప్పనిసరిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో ప్రదర్శించాలి. అంతేగాకుండా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నింటికీ ప్రధానమంత్రి ఫొటో తప్పనిసరిగా ఉండేలా సర్క్యులర్ జారీ చేయాలి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజాక్షేత్రంలో అడుగడుగునా ఎండగడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం...

## ఏబీవీపీ 70వ జాతీయ మహాసభలో
# సెంట్రల్ వర్కింగ్ కమిటీ
# మెంబర్‌గా ఎన్నికైనా చింతకాయల ఝాన్సీ



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:** ఈ నెల 22, నుండి 24 తేదీల్లో గోరఖ్పూర్ లో 70వ జాతీయ మహాసభలు జరుగుతుండగా తెలంగాణ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు వీరు నల్గొండ జిల్లా, అనుముల మండల్, శ్రీనాదపురం(అంబట్పల్లి) గ్రామానికి చెందినవారు వీరు హైదరాబాద్ ఎల్ఎల్ఎం రెండవ సంవత్సరం చదువుతున్నారు.

ఆస్థానం తనకు దక్కినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తుందని అన్నారు. జాతీయ భావంతో జాతీయ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న విద్యార్థి పరిషత్ అనేక సమస్యల పైన నిరంతరం ఉద్యమాలు చేస్తూ విద్యార్థి, నిరుద్యోగ, ప్రజలకు అండగా నిలుస్తున్న విద్యార్థి పరిషత్ లో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన పైన విశ్వాసం తో బాధ్యతను ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం, అఖిల భారత స్థాయి అధికారులకు ధన్యవాదములు తెలియ చేస్తూ సంస్థ చెప్పిన ఏ పని నైనా బాధ్యతగా స్వీకరించి సంస్థ కోసం, సమాజం కోసం పని చేస్తూ తన పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సదా భరతమాత సేవలు కొనసాగుతానని అన్నారు. వీరు గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా, నగర కార్యదర్శిగా, రెండుసార్లు జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా పనిచేశారు.



# సంపాదకీయం

## వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..

నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్–సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్–సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాల్లో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో



అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే.

పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది.

వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి..

తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు

ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.

మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్–సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్–సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్ఎస్ఎస్ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం, సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

## బైడెన్ నిర్ణయం వ్యూహాత్మక తప్పిదమా?



అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికార బాధ్యతలు చేపట్టనున్న వేళ రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం మరింత ముదిరింది. తాజా పరిణామాలు యావత్ ప్రపంచాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే యుద్ధం కారణంగా రెండు దేశాలు భారీగా నష్టపోయినా... ఎవరు తగ్గేదే లేదంటున్నారు. రష్యా కూడా ఉత్తర కొరియా నుంచి వేలాది మంది సైనికులను దిగుమతి చేసుకుంటోంది. వారిని ఉక్రెయిన్ సరిహద్దుల్లో మోహరిస్తోంది. ఉక్రెయిన్‌పై భీకర దాడులకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రష్యా తీరుతో ఉక్రెయిన్ కూడా ఎక్కడా వెనక్కి తగ్గటం లేదు. ఉక్రెయిన్, దాని మిత్రపక్షాలు కొత్త వ్యూహాలను రెడీ చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు అందజేసిన లాంగ్ రేంజ్ మిస్సైళ్ల వాడకంపై ఇప్పటిదాకా ఉన్న పరిమితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సడలించారు. రష్యా భూభాగంలోకి మరింత ముందుకు చొచ్చుకెళ్లి దాడులు చేసేందుకు తాజాగా అనుమతి ఇవ్వడంతో ఈ యుద్ధం పతాక స్థాయికి చేరుకుంది. తాను పదవి నుంచి దిగిపోయే లోపు ట్రంప్ ను ఇరుకున పెట్టడమే బైడెన్ వ్యూహంగా కనిపిస్తోంది. జో బైడెన్ అనుమతితో ఇప్పటికే ఉక్రెయిన్ దళాలు రష్యా భూభాగంలోకి క్షిపణులను ప్రయోగిస్తున్నాయి. అమెరికా, యూకే మిస్సైల్ సిస్టమ్‌ను రష్యాపై ప్రయోగిస్తోంది. దీనివల్ల రష్యాకు భారీగా నష్టం జరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్– రష్యా యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే ట్రంప్ ప్రత్యర్థి అయిన జో బైడెన్ యుద్ధాన్ని మరింత ఉధృతం చేసే దిశగా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. శత్రుదేశంపై కేవలం మాటలతో దాడులు చేయలేమని తెలిపారు. కొన్ని విషయాలు నోటితో చెప్పలేమని, క్షిపణులే మాట్లాడుతాయని పేర్కొన్నారు. అమెరికా సహా పశ్చిమదేశాలు ఇచ్చిన కీలక ఆయుధాలను రష్యాపై ప్రయోగించడానికి అనుమతి ఇవ్వాలంటూ జో బైడెన్‌పై కొన్ని నెలలుగా ఒత్తిడి వచ్చింది. ఆ ఒత్తిడికి తలొగ్గి ఆయన అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో డొనాల్డ్ ట్రంప్‌ను ఇరుకున పెట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా సరఫరా చేసిన క్షిపణులను రష్యాపై ప్రయోగించడానికి అధ్యక్షుడు జో బైడెన్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేశాయి. రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. లేదంటే తమ నుంచి తీవ్రమైన ప్రతిచర్య ఉంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికా, నాటో దేశాలను తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మరోవైపు, పదవి నుంచి వైదొలుగుతున్న సమయంలో ప్రెసిడెంట్ బైడెన్ తీవ్ర నిర్ణయాలు తీసుకోవటం పట్ల ప్రపంచం వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరకు ఆయన వ్యూహం బెడిసికొడుతుందని పలువురు అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవం

### భారత రాజ్యాంగ ప్రకటిత లక్ష్యాల పరిరక్షణకై ప్రచారోద్యమం నిర్వహిద్దాం

### 75 యేండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాలను ఘనంగా జరుపుదాం!

సంవిదాన్ దివస్ సందర్భంగా వ్యాసము

**మనమంతా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడము కోసం ప్రతిన బూనుదాం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తయ్యాయి. జాతి జీవనంలో భిన్నత్వంలో ఏకత్వం కొనసాగడానికి రాజ్యాంగం ఎంతో దోహదపడింది. తత్ఫలితంగా జాతీయ సమైక్యతా భావన ప్రతి ఒక్కరి మదిలో పరిఢవిల్లింది. కనుక భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నది. ప్రజలు, కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం పునరుద్ధరించింది. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, సమ న్యాయం, లౌకికవాదం సమగ్రత మొదలైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఆచరించేలా రూపొందించారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాలతో దేశ ప్రజలందరూ ఒక్కటే అని చాటి చెప్పింది.**

భారత దేశ వ్యాప్తంగా నవంబర్ 26న రాజ్యంగ దినోత్సవము జరుపుకుంటున్న సందర్భములో దాని పూర్వాపరాలను ఒకసారి గుర్తు చేసుకుందాం.

భారత రాజ్యాంగం – మన దేశ సర్వోత్కృష్ట చట్టం. రాజ్యాంగం ద్వారా మన దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం ఆ రోజును మనం గణతంత్ర దినంగా జరుపుకుంటున్నాము.

భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా రాజ్యాంగము నిర్దేశించింది.

భారత రాజ్యాంగాన్ని తయారు చెయ్యడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసారు. ఈ సభలో సభ్యులను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు.



భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుల కూర్పు ఒకసారి పరిశీలిద్దాం.

రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు: 292

భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు: 93

ఛీఫ్ కమిషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు: 4

ఈ విధంగా మొత్తం సభ్యుల సంఖ్య 389 అయింది. అయితే,

మౌంట్ బాటెన్ యొక్క 1947 జూన్ నాటి దేశ విభజన ప్రణాళిక కారణంగా ఈ సభ్యుల సంఖ్య 299కి తగ్గిపోయింది.

రాజ్యాంగ సభ మొదటి సమావేశం ఢిల్లీలో ఇప్పటి పార్లమెంటు భవనపు సెంట్రల్ హాలులో 1946, డిసెంబర్ 9న జరిగింది. మొత్తం 211 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అందులో 9 మంది మహిళలు. సచ్చిదానంద సిన్హా సభకు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. జవహర్లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా. రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.

1947 ఆగష్టు 14 రాత్రి రాజ్యాంగ సభ సమావేశమై, కచ్చితంగా అర్ధరాత్రి సమయానికి స్వతంత్ర భారత శాసన సభగా అవతరించింది. రాజ్యాంగం రాతప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగష్టు 29 న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు చేసింది. బి.ఆర్.అంబేద్కర్ ఈ కమిటీకి అధ్యక్షుడు.

### రాజ్యాంగ సభ విశేషాలు:

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు.

- రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది.
- రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.
- భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతి పై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు.
- రాజ్యాంగంపై సంతకాలు చేసే రోజున బయట చిరుజల్లు పడుతూ ఉంది. దీన్ని శుభశకునంగా భావించారు.
- 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటుగా మారింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది.

### రాజ్యాంగ విశేషాలు :

భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. ప్రవేశిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. పౌరులకు, భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి

కింది వాటిని సూత్రీకరించింది:

- ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం
- పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ
- బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ
- ప్రాథమిక విధులు
- భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు
- ఆదేశ సూత్రాలు
- ద్విసభా విధానం
- భాషలు
- వెనుకబడిన సామాజిక వర్గాలు

అవసరమైనపుడు రాజ్యాంగాన్ని సవరించుకోడానికి వెసులుబాటు కలిగిస్తూ, రాజ్యంగ సవరణకు సంబంధించిన సవరణ విధివిధానాలను కూడా నిర్దేశించింది.

### రాజ్యంగ దినోత్సవము (సంవిదాన్ దివస్):

2015 నుంచి ప్రతిసంవత్సరం నవంబర్ 26 న రాజ్యంగ దినోత్సవము జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అసలు నవంబరు 26న రాజ్యంగ దినోత్సవము ఎందుకు జరుకుంటున్నామో తెలుసుకుందాము. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగష్టు 15 న. మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించుటకు పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల్లో ప్రముఖులతో రాజ్యంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారు.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారత దేశ రాజ్యాంగం రూపొందించడం అంత సులువైనది కాదు. దాదాపు రెండేళ్లకు పైగానే సమయం పట్టింది.

### రాజ్యంగ నిర్మాణ సభను/ డ్రాఫ్ట్ కమిటీ ఒక్కటేనా?

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ అధ్వర్యంలో భారత రాజ్యాంగం రూపొందించబడింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది 1950 జనవరి 26న అని అందరికీ తెల్సిందే. అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నాము. అయితే రాజ్యంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర దినోత్సవానికి సరిగ్గా రెండు నెలల ముందు అనగా 1949 నవంబరు 26న. ఐతే 1949 నవంబరు 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా రాజ్యంగ దినోత్సవము నిర్వహించలేదు. ప్రతీ సంవత్సరము నవంబర్ 26 న రాజ్యంగ దినోత్సవము జరుపుకోవాలని భారత ప్రభుత్వము 2015 నవంబరు 19 న గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

రాజ్యంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. ఇదివరకు నవంబర్ 26 న జాతీయ న్యాయ దినోత్సవాన్ని (నేషనల్ లా డే)గా జరుపుకునే వారు. నవంబరు 26న రాజ్యాంగం గురించిన ప్రధాన్యత, అవగాహన అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారు.

### రాజ్యంగ దినోత్సవము(సంవిధాన్ దివస్) 2015 నుంచే ఎందుకు?

2015లో భారత రాజ్యాంగ పితగా పిలుచుకునే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 125వ జయంతి జరిగింది. ఆయన 1891 ఏప్రిల్ 14న జన్మించగా... 1956 డిసెంబర్ 6న కన్నుమూశారు. 125వ జయంతి ఉత్సవాల్ని ఘనంగా జరపాలని నిర్ణయించుకున్న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షుడిగా ప్రత్యేక కమిటీని వేసింది.ఆ కమిటీ... ఏడాది పాటూ ఉత్సవాలు నిర్వహించింది. అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగా... రకరకాల కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆ క్రమంలో... 2015 అక్టోబర్లో.. ముంబైలోని... అంబేద్కర్ జ్ఞాపిక దగ్గర... పునాది రాయి వేస్తూ... ప్రధాన మంత్రి నరేంద్రమోదీ... రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారు. అలా 2015 నుంచి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది.

పేదబడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో ఈ రోజుల్లో చాలా మందికి తెలియదు. అందువల్ల ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను నవంబర్ 26న విద్యర్థులు, ప్రజలకు తెలిసేలా స్కూళ్లు, కాలేజీలు, వివిధ సంస్థల్లో ప్రభుత్వాలు అవగాహనా కార్యక్రమాలు, రాజ్యాంగంపై ప్రసంగాలు, డిబేట్లు నిర్వహిస్తారు. ప్రజాస్వామ్యం, రాజ్యంగ విలువలపై విద్యార్థుల్లో అవగాన పెంపొందించడానికి, సమాజం పట్ల వారిలో సేవానిరతిని పెంపొందించడానికి ప్రసంగాలు, డిబేట్లు నిర్వహిస్తారు. వివిధ దేశాల్లోని భారతీయులు కుడా ఈ రోజు రాజ్యంగ దినోత్సవము జరుపుకుంటారు. ఆయా దేశాల రాయబార కార్యాలయాల్లో కుడా ప్రత్యేక కార్యక్రమాలు, వేడుకలు నిర్వహిస్తారు.

రాజ్యాంగంలోని అవతారిక (పీఠిక), ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు ప్రజలకు కవచాలయితే, మిగిలిన విభాగాలు రాజ్యాన్ని తీర్చిదిద్దడానికి కావలసిన మార్గాలు. మన రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికీ సమానంగా రక్షణ కల్పించే హక్కు, స్వేచ్ఛ, దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ, ఇష్టమొచ్చిన మతాన్ని అనుసరించే హక్కు, అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణ, ఆ హక్కుల్ని పొందడానికి అవసరమైతే దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లే ప్రత్యేక హక్కు కల్పించబడ్డాయి.

### అవతారిక:

రాజ్యాంగంలో అవతారిక ప్రముఖమైనది. రాజ్యాంగ నిర్మాణం ద్వారా భారతీయులు తమకు తాము అందివ్వదలచిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల తమ నిబద్ధతను, దీక్షనూ ప్రకటించుకున్నారు.

"భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ:

సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తు ల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము."

ఐతే మొదట్లో అవతారికలో భారత దేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. అయితే 42వ రాజ్యాంగ సవరణలో భాగంగా ఇది సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మారింది.

ఐతే ఈ రాజ్యాంగ ప్రకటిత లక్ష్యాల సాధనకు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరము ప్రస్తుత కాలంలో ఎంతో ఉంది. ఇటీవల అధికార రాజకీయపార్టీ కి చెందిన నేతలు తరచుగా రాజ్యాంగాన్ని మారుస్తాము అనీ, రద్దుచేస్తాము అనీ అంటున్నారు. అందుకు ప్రతిగా ప్రతిపక్షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసి దాని స్థానంలో మనుస్మృతి ఆధారంగా రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్ర జరుగుతోందని అంటున్నారు. ఇటీవల నవంబరు 22 న సుప్రీమ్ కోర్టు చేసిన కీలక వ్యాఖ్యలే దానికి తార్కాణం.

1976లోరాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకికవాద అన్న పదాలను చేర్చడాన్ని సవాలు చేస్తూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామి, బీజేపీ నాయకుడు అశ్విన్ కుమార్ ఉపాధ్యాయ, న్యాయవాది విష్ణు శంకర్ జైన్లు సుప్రీమ్ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. నవంబరు 22న వారు వేసిన పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీమ్ కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 1976లోనే రాజ్యాంగ సవరణ చేసి పీఠికలో 'సామ్యవాద', 'లౌకికవాద', 'సమగ్రత' అన్న పదా లను చేర్చడంపై ఇప్పటికే న్యాయ సమీక్షలు జరగాయని గుర్తు చేసింది. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ల ధర్మాసనం విచారణ పూర్తి చేసి తీర్పును 25వ తేదీకి వాయిదా వేసింది.

అత్యయిక పరిస్థితి సమయంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికలో సామ్యవాద, లౌకిక, సమగ్రత అన్న పదాలను చేర్చారు. విచారణ సందర్భంగా న్యాయవాది జైన్ మాట్లాడుతూ 'సామ్యవాదం' అన్న పదానికి నిర్దిష్టమైన అర్థం లేదని చెప్పారు. ప్రజల అభిప్రాయాలు తెలుసు కోకుండానే ఈ పదాలను జోడించారని తెలిపారు. పీఠికను సవరించే అధికారం రాజ్యాంగ పరిషత్కు తప్ప పార్లమెంటుకు లేదని వాదించారు. సుబ్రహ్మణ్య స్వామి తన పిటిషన్లో... రాజ్యాంగం 1949 నవంబరు 26 నుంచి అమల్లోకి వస్తున్నట్టు పీఠికలో పేర్కొన్నారని, కానీ 1976లో లౌకికవాదం, సామ్యవాదం అన్న పదాలను చేర్చారని తెలిపారు. అమలు తేదీని మార్చకుండా కొత్తగా పదాలను చేర్చవచ్చా అని ప్రశ్నించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పీఠిక కూడా రాజ్యాంగంలో అంతర్భాగమేనని పేర్కొంది.

368 అధికరణం ద్వారా రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు దఖలు పడిందని, పీఠికను కూడా అది సవరించ వచ్చని తెలిపింది. "మనదేశంలో సామ్యవాదానికి ఉన్న అర్థం భిన్నమైనది. మన దగ్గర సామ్యవాదం అంటే 'సంక్షేమ రాజ్యం'. సంక్షేమ రాజ్యంలో అందరికీ సమాన అవకా శాలు కలిగించాల్సి ఉందని, అందరి సంక్షేమాన్ని చూడాల్సి ఉందని కోర్టు తెలిపింది.

కావున నవంబరు 26న నిర్వహించుకునే భారత రాజ్యాంగ దినోత్సవం(సంవిధాన్ దివస్) సంధర్భంగా మనమంతా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడము కోసం ప్రతిన బూనుదాం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తయ్యాయి. జాతి జీవనంలో భిన్నత్వంలో ఏకత్వం కొనసాగడానికి రాజ్యాంగం ఎంతో దోహదపడింది. తత్ఫలితంగా జాతీయ సమైక్యతా భావన ప్రతి ఒక్కరి మదిలో పరిఢవిల్లింది. కనుక భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నది. ప్రజలు, కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం పునరుద్ధరించింది. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, సమ న్యాయం, లౌకికవాదం సమగ్రత మొదలైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఆచరించేలా రూపొందించారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాలతో దేశ ప్రజలందరూ ఒక్కటే అని చాటి చెప్పింది.

ప్రస్తుత పరిస్థితులలో బాలబాలికలలో చిన్నప్పటి నుంచే భారత రాజ్యాంగ ప్రకటిత లక్ష్యాలు, విలువల పట్ల అవగాహన కలిగించాలి. ప్రజలంతా ఒకటే అనే భావన వారి మనసుల్లో నాటేందుకు, సామాజిక, ఆర్థిక అంతరాల ఆధారంగా మనుషులను దూరం చేయకూడదనే

భావన వారిలో పెంపొందించేందుకు బాలలకు భారత రాజ్యాంగ విలువలు బోధించాలి. అందుకు విద్యార్థి దశ నుండే పాఠశాలల్లో ప్రార్థన సమయంలోనే విధిగా భారత రాజ్యాంగ ప్రవేశిక చదివించాలి. తత్ఫలితంగా రాజ్యాంగము పట్ల చిన్న నాటినుండే వారిలో గౌరవ భావం ఏర్పడుతుంది.

దీనివలన వారిని అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్ది భవిష్యత్ తరానికి అందించినవారమౌతాము. రాజ్యాంగ రచయితల ఆశయ సాధనకు కృషి చేసినవారమౌతాము. డా.బీ ఆర్ అంబేద్కర్ గారన్నట్టు ఒక రాజ్యాంగం ఎంత మంచిదైనా, గొప్పదైనా కావచ్చు కానీ దానిని అమలు చేసే వాళ్ళు చెడ్డవాళ్ళు అయితే అది పని చేయదు అన్నాడు. కావున నేటి విపత్కర పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైన ఉంది.

అందుకే నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సంధర్భంగా ప్రతినబూనుదాం.



- ఇంజమూరి రఘునందన్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
సెల్: 98661 02962
బాలల హక్కుల సంక్షేమ సంఘం
(బిహెచ్ఎస్ఎస్)



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అనిత రెడ్డి

**శంకర్‌పలి, వెలుతురు, నవంబర్ 25:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ అనిత రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మాజీ చైర్మన్ కు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మాజీ చైర్మన్ తో పాటు మాజీ జెడ్పిటిసి గోవిందమ్మ, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, వైస్ చైర్మన్ శేఖర్, కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి ఉన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - కార్పొరేటర్

**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 25:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం నాడు అధికారులతో కలిసి డివిజన్‌లో ఉన్న సూర్య నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ



రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సిసిరోడ్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీవాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్,ఏఈ హేము నాయక్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాంజల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాస పూజలు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, నవంబర్ 25:** యాంజల్ గ్రామంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాస సోమవారం సందర్భముగా ఓంకారేశ్వర స్వామికి ప్రత్యేక పంచామృతాలతోఅభిషేకం చేయించిన భక్తులు,ఓంకారేశ్వర స్వామికి శివుడి ముఖ కవచము మరియు నందీశ్వరునికి కండ్లు కూడా మూడున్నర కిలోల వెండితో తొడుగు చేయించి గుడికి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వెండి కవచము చేయించిన భక్తులు బండారి స్వరూప సత్యనారాయణ కుమారుడు బండారి చిరంజీవి ఆశ లు కలిసి గుడికి ఈ వెండి కవచము ను నందీశ్వరుని కళ్ళు కానుకగా అందించారు. తరువాత కుటుంబ సభ్యులంతా శ్రీ రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతము ఘనంగా నిర్వహించారు,అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వకపోతే ధర్నా చేస్తా..

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్‌పల్లి నవంబర్ 25 (వెలుతురు):** నా మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపవద్దని కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు నిలిపివేయడం సరైనది కాదని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి



చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ ఉంది..

కానీ అధికారులు మాత్రం మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని మనం దారుణమన్నారు. నెల రోజులుగా మంత్రి రావడం లేదు చెక్కులు ఇవ్వడం లేదు.. నేను రావడం అధికారులకు ఇబ్బంది అయితే అధికారులే పంపిణీ చేయాలని తెలిపారు. నేడు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు.

# ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం మానుకోవాలి

**కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్రోశం ఎందుకు..?**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బ్లాక్ మెయిల్ రాజకీయాలు...కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్‌పల్లి నవంబర్ 25 (వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పటికీ కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతో చెక్కులు ఇవ్వడం లేదని విమర్శిస్తూ మాట్లాడిన మాటలకు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ తన మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపవద్దని కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారని పేర్కొని మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేయలేదా అని



ఆయన ప్రశ్నించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటుంటే మిమ్మల్ని ఎవరు అడ్డుకున్నారు? ఏ విధంగానైనా మిమ్మల్ని ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులకు గురి చేశారా? అనవసరమైన మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వన్ని అస్థిరపరిచే విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ప్రజల కోసం రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది కానీ అబద్ధాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి విప్ మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ లపై విమర్శలు చేస్తే సహించ ప్రసక్తే లేదన్నారు. రేపు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఏంఆర్వో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తా అని అన్నారు. ఏనాడైనా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో ధర్నా చేశావా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 72 వేల మెజార్టీతో గెలిచానని జబ్బలు చరుచు కోవడం కాదు, మరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ 72,000 ఓట్లు ఎక్కడికి పోయాయో ప్రజలకు తెలుపాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు ఎవరు ఏమిటో అనేది భవిష్యత్తులో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, నజీర్ బాయ్, అక్బర్, పిడికిటి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సగర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా..

**- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.**

**కూకట్‌పల్లి, నవంబర్ 25 (వెలుతురు):** నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగర కులస్తుల అభ్యున్నతి కోసం పాటుపడతానని శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో గల సగర సంగం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగాజరై స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అన్ని కులాలు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని అనేక ప్రాంతాలలో ఉన్న సగర కులస్తులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ వారి మంచి చెడులను పరిష్కరిస్తూ తనకు తోచిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇతర కులాలకు ఆదర్శంగా సగర కులస్తులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండడం ఆదర్శనీయమన్నారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి శేర్లింగంపల్లి ముఖచిత్రాన్ని మార్చి వేయడం జరిగింది అన్నారు. నియోజకవర్గ



ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం సభ్యులు మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వాలని అభ్యర్థించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, సగర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంగం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, సాగర సంగం రాష్ట్ర నాయకులు కే పి రామ్ సాగర్, రమేష్ సాగర్, కె.పి రాములు సాగర్, ఎం రాములు సాగర్, జి సత్యనారాయణ సాగర్, గౌరవ సలహాదారులు, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు జి.కుసుమసాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్, వార్డు కమిటీ సభ్యులు చంద్రమోహన్ సాగర్, యువజన సంఘం అధ్యక్షులు ఎం మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శేఖర్ సాగర్, కోశాధికారి సంపత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7 8 తేదీలలో శంషాబాద్‌లో జరుగుతున్న బికేఎంయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

**- రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య**

**వెలుతురు శంషాబాద్ న్యూస్ నవంబర్ 25:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను శంషాబాద్ లో నిర్వహించ తల పెట్టాము జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు సంఘానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పేరా వేలాది ఎకరాల భూములను ప్రభుత్వం పరిశ్రమల యజమానులకు ఏ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అప్పజెప్తున్న పరిస్థితి ఉందని ఆయన అన్నారు పరిశ్రమల్లో మా వ్యవసాయ కార్మికుల కుటుంబాల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు లేవు వెంచర్లలో పనులు దొరికే పరిస్థితి లేదు వ్యవసాయ కార్మికులు ఆకలి వేదనలకు గురవుతున్న పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి కోసమని మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని 2005లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తే వచ్చింది కానీ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రోజు రోజుకు నిర్వీర్యపరుస్తూ వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరకకుండా



చేస్తున్న పరిస్థితి ఉంది కావున ఈ పరిస్థితులలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల అరవై ఒక్క వేల కోట్లు రూపాయలు బడ్జెట్లో కేటాయించి రెండు వందల రోజులు పనులు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా 700 రోజుకు ఇవ్వాలని డిమాండ్స్ తో రెండు రోజులు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయి మొదటి రోజు భారతదేశ అభివృద్ధిలో ఉపాధి హామీ కార్మికుల పాత్ర అనే అంశంపై సదస్సు ఉంటుంది ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రులతో పాటు సిపిఐ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు ప్రొఫెసర్ అరగోపాల్ తదితరులు హాజరవుతున్నారు.

కావున వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గ కన్వీనర్ పుస్తకాల నర్సింగరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అధ్యక్షులు జే అంజయ్య కోశాధికారి ఎం కృష్ణ నాయకులు స్వరూప బండి నరసింహా టి సత్యం రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సారధి చైర్ పర్సన్‌గా నియమితులైన గద్దర్ వెన్నెలకు శుభాకాంక్షలు తెలిపిన తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ..



**కూకట్ పల్లి నవంబర్ 25 (వెలుతురు):** తెలంగాణ సంస్కృతి సారధి చైర్ పర్సన్‌గా నియమితులైన స్వర్గీయ గద్దర్ కుమార్తె గద్దర్ వెన్నెల ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, వారితో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సంతోష్, అవినాష్, శ్రీకాంత్ లు జూబ్లీహిల్స్ లోని తెలంగాణ సంస్కృతి భవన్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ అడుగుజాడల్లో నడుస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు మరింత వన్నె తెచ్చే విధంగా కార్యక్రమాలను చేస్తూ, గద్దర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు వెళ్లడంలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ మీకు అందిస్తామని తెలిపారు.

# ప్రజల కోసం ఫలించిన అరుణమ్మ పోరాటం

**పరువు నిలుపుకోవడానికి ఇతర పార్టీల ద్వారా రేవంత్ ఆరాటం.**

**బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్ వెలుతురు నవంబర్ 25:**

గత కొద్ది రోజులుగా లగచర్ల రైతుల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం చేసిన మహబూబ్ నగర్ ఎంపీ,బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ప్రభుత్వం మెడలు వంచి రైతులకి న్యాయం చేయడం సంతోషకరం అని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి గారు తమ సొంత లాభం కోసం లగచర్ల లో రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా ఫార్మా సిటీ పేరుతో భూసేకరణ చేప్పట్టి,అక్కడ తీవ్ర భయోత్పాతం సృష్టించి,రైతులని జైలు కి కూడా పంపిందని గుర్తు చేశారు

ఇది తెలుసుకున్న పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ రైతులకి అండగా నిలబడి, సొంత పార్లమెంట్ సెగ్మెంట్ లో ఉన్న ఊరిలోకి వెళ్తుంటే పక్క జిల్లా సరిహద్దులో కాన్వాయ్ ఆపి,ఎటువంటి నేరం చేయకపోయినా 151 పేరుతో ముందస్తు అరెస్ట్ చేసిన బెదిరిపోకుండా నిలబడి కొట్లాడారు అని కొనియాడారు.

అలానే మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అరుణమ్మ తో కలిసి పోరాడి,ఈ విషయం జాతీయ మానవహక్కుల సంఘం కి పిర్యాదు చేసి,విచారణ కూడా మొదలు పెట్టించారు అని అన్నారు

బీజేపీ నాయకుల కృషి ఫలితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో చలనం వచ్చి,తాము అక్కడ భూసేకరణ ఫార్మా సిటీ కోసం కాదని,ఇండస్ట్రియల్ కారిడార్ కోసం అని ప్రకటించడం రైతుల పక్షాన పోరాడిన అరుణమ్మ,బీజేపీ నాయకుల తొలి విజయం అని అన్నారు. అరుణమ్మ అంటే సూర్య కాంతి అని,ఆమె ముందు దివిటీలు వెలిగించాలని చూడడం మూర?త్వం అని తాను ఇంతకుముందు చెప్పిన విషయం గుర్తు చేశారు

ముఖ్యమంత్రి దీని నుంచి ఎలా బయటపడాలో తెలియక, వామపక్ష నేతలతో ఏదో కథ నడిపించాలని చూసినా ఈ పోరాట



విజయం, అరుణమ్మ బీజేపీ నాయకులది అని ప్రజలు ఇప్పటికే గ్రహించారు అన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణ లో బీజేపీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాడాలి అని కోరారు.

ప్రభుత్వం అరుణమ్మ కోరినట్టుగా రైతులపై కేసులు బేషరుతుగా ఉపసంహరించాలి.

బొక్క బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# మిడ్ డే మీల్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతమ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 25:** హైదరాబాద్-రంగారెడ్డి-మేడ్చల్ జిల్లాలలోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మిడ్ డే మీల్స్ తయారీ కేంద్రాన్ని సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేశారు ఉప్పల్లోనే మన్నా ట్రస్ట్ ద్వారా రోజు 80,000 మంది విద్యార్థులకు మిడ్ డే మీల్స్ వండి ప్యాక్ చేసి అందించే కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు భోజనం వండే విభాగాన్ని స్టోరేజ్ రూమ్ను గోడౌన్ ను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎంత మంది విద్యార్థులకు భోజనం అందజేస్తారని ఎప్పటినుండి వంట మొదలు పెడతారని కేంద్ర నిర్వాహకులు రమణారెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు,పౌష్టికమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు .అదే విధంగా వంట సామాగ్రిని ఎవరు సప్లై చేస్తారని నాణ్యమైన సామాగ్రిని వాడాలని ఎక్స్పైరీ డేట్ చెక్ చేయాలని కలెక్టర్ సూచించారు.వంట సామాగ్రిని తడి లేకుండా జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసిల్దారు వాణి. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పు భాషా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా

# పదునెట్టంబడి మహాపడి పూజ మహోత్సవం

**యాచారం, వెలుతురు నవంబర్ 25:** సోమవారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం కేంద్రంలో శ్రీమతి శ్రీ కొప్పు సుకన్య బాషా (మాజీ ఎంపీపీ యాచారం,) గారి పైన ఆహ్వాన మేరకు వారి నివాసంలో శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మెట్టు మహా అమృతహస్తాలతో అంగరంగ వైభవంగా నిర్వచించినారు. పూజా కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మెంబర్ మాజీ సభ్యులు శ్రీ ఆచారి. గురుస్వామి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, శ్రీ నిట్టు శ్రీశైలం. గురు స్వామి, హాజరైనారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జి. నోముల దయానంద్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, వేముల నరేందర్రావు, జి లచ్చిరెడ్డి, బిజెపి క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి




పడిపూజ మహోత్సవం కొప్పు భష బిజేపీ రాష్ట్ర దళిత మోర్చా మాజీ అధ్యక్షులు, గురు స్వామి. 18వ పడిపూజ బ్రహ్మ శ్రీ కుట్టన్ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి గారి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పి మురళీధర్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్. శ్రీరాములు యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బూర దిలీప్ గౌడ్, మరియు అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఆంజనేయ స్వాములు, హిందూ బంధువులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసాలో

# "హాఫీజె ఖురాన్" పఠనం ప్రారంభించిన 5 గురు చిన్నారులు

**ముఖ్య అతిథిగా హాజరైన ముఫ్తి నజీర్ అహ్మద్ హుస్సామి..**

**ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసా అధ్యక్షుడు సయ్యద్ మంజూర్ హుసేన్..**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 25:** దివ్య ఖురాన్ మొత్తం జ్ఞాపకశక్తికి కట్టుబడి , ఖచ్చితంగా మరియు సరళంగా ఖురాన్‌లోని మొత్తం 114 సూరాలు విజయవంతంగా కంఠస్థం చేసి పఠించే వ్యక్తిని "హాఫీజె ఖురాన్" అని పిలుస్తారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణము కరీంనగర్ కాలనీలో గల ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసా యందు సోమవారం జోహార్ నమాజ్ అనంతరం మద్రాసా కార్యవర్గ సభ్యులైన ముఫ్తి నజీర్ అహ్మద్ సహాబ్ హుస్సామి సమక్షంలో మద్రాసా యందు అరబిక్ విద్యను నేర్చుకొంటున్న 5 గురు చిన్నారులు "హాఫీజె ఖురాన్" విద్యను పఠనం చేయడం



ప్రారంభించడం జరిగింది.

ఇందులో భాగంగా మద్రాసా లో ఒక కార్యక్రమం నిర్వహించి 5 గురు విద్యార్థులకు మద్రాసా నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 5 గురు చిన్నారుల కుటుంబ సభ్యులు మద్రాసా నిర్వాహకులకు, ఖురాన్ బోధించే అధ్యాపకులకు



శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రాసా కార్యవర్గ సభ్యులైన ముఫ్తి నజీర్ అహ్మద్ సహాబ్ హుస్సామి తోపాటు ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసా అధ్యక్షుడు సయ్యద్ మంజూర్ హుసేన్, హాఫెజ్ అబ్దుల్ మాజీద్, సయ్యద్ మొహసిన్, అబ్దుల్ కరీం, విద్యార్థుల కుటుంబ సభ్యులు, కాలోనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 60 ఫీట్ల రోడ్డులో సీసీ కెమెరాలు

# ప్రారంభించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్

**60 ఫీట్ల రోడ్డు నందు విద్యార్థులకు మెరుగైన భద్రత.**

**నేరాల నివారణకు పోలీసుల - ప్రజల భాగస్వామ్యం ముఖ్యం.**

**సీసీ కెమెరాలు సమాజంలో రక్షణగా ఉంటాయి.**

**సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి.**

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 25:** విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటుచేసిన 30 సిసి టీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ స్థానిక డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి ప్రారంభించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తున్నాయని, కమ్యూనిటీ పోలీసులు కార్యక్రమం ద్వారా ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు



ముందుకు వచ్చి పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసినందుకు ఎక్కువ ప్రయోజనం ఉన్నదనీ, ఇక్కడ విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వేదింపులు జరగకుండా, వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయోగపడతాయి అన్నారు. అలాగే ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు, తగాదాలు, నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు అనుమానితులను, నింధితులను గుర్తించడానికి చాలా ఉపయోగపడతాయనీ, ఇవి మన కాలనీలకు, గ్రామాలకు, పట్టణాలకు సేఫ్టీ, సెక్యూరిటీగా ఉంటాయన్నారు. షీ టీం పోలీస్ సిబ్బంది కూడా ఇక్కడ తనిఖీలు చేస్తూ ఆకతాయిలను అరికడుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఉత్సాహంగా ఉండాలని చదువులు, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈనాటి యువత, ఈనాటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు అని తెలిపారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చదువుపై భవిష్యత్తుపై దృష్టి పెట్టి కష్టపడి చదవాలని కోరారు.

పోలీసు కళజాత బృందం సభ్యులు పాటలతో ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమములో సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై లు కుషలవ్, ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న

# ఎమ్మెల్యే కృష్ణారావు

**- ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి**



**కూకట్‌పల్లి, నవంబర్ 25 వెలుతురు:** కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి విషయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రెవెన్యూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది సరైనది కాదని ఎమ్మెల్యేకు తగదని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. అధికారులు చెక్కులను పంపిణీ చేసే వరకు కూడా ఎమ్మెల్యే ఆగక పోవడం విడ్డురంగా ఉందని అన్నారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే తన నివాసంలో విలేఖరుల సమావేశంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల విషయంలో బాలా నగర్, కూకట్ పల్లి తహసీల్దార్ లను, మల్కాజిగిరి ఆర్డీఓ ను చెక్కులు అందజేయడంలో ఎమ్మెల్యే చేసిన బ్లాక్ మెయిల్, బెదిరింపులు ప్రజలు గమనిస్తున్నారని యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చెక్కులు అందించడంలో అధికారులు అన్నీ సరుచేసుకుని పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని, దానికి అనుగుణంగానే అధికారులు వ్యవహారించాల్సి వస్తుందని, దానికే ఎదో కొంపలు మునిగి పోయినట్లు ఎమ్మెల్యే ఉగిపోతున్నారని మండి పడ్డారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 6 నెలలకు ఒక్కసారి చెక్కులు వచ్చిన దాఖలాలు ఉన్నాయని, రికార్డులు తెప్పించుకుని చూసుకువాల్సిందిగా సూచించారు.

## విద్యుత్ అధికారి నాయక్‌ను

# అభినందించిన చంద్రారెడ్డి..

**కూకట్‌పల్లి నవంబర్ 25 (వెలుతురు):** విద్యుత్ ఏ.ఈ గా బాధ్యతలు చేపట్టిన నాయక్ ను సోమవారం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కలిసి శాలువతో సత్కరించి



అభినందించారు. బస్తి లో ఏర్పడే విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని చంద్రారెడ్డి నాయక్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంత రెడ్డి, మరేళ్ల. శ్రీనివాస్, అడెపు ప్రభాకర్, మొగుళ్ల కనకా రెడ్డి, పి.శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హెయిర్ కటింగ్ సెలూన్‌ను

# ప్రారంభించిన పురేందర్ రెడ్డి...

**కూకట్‌పల్లి, నవంబర్ 25 (వెలుతురు):** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీలోని మెయిన్ రోడ్ లో ఏర్పాటుచేసిన హెయిర్ కటింగ్ సెలూన్ ను రామకృష్ణ వీధి



అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు అందుబాటులో ఉండి వారి ఇష్ట ప్రకారం ఎయిర్ స్టైల్ కటింగ్ చేసి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సరసమైన ధరలకు కస్టమర్లను ఆకట్టుకొని వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని నిర్వాహకులు రవి నాయి కి అధ్యక్షులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్. శ్రీధర్ రావు, సూర్యనారాయణ, హెూటల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మేయర్

**మేడిపల్లి, వెలుతురు:** సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటిశాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా



కలిశారు.. ఈ మేరకు ఆయనకు శాలువాతో సన్మానించారు.

అనంతరం వక్ఫ్ బోర్డు విషయంలో కలెక్టర్ ఇచ్చిన నివేదికను రెవిన్యూ శాఖ ద్వారా త్వరగా పరిష్కరించాలని కోరినట్టు ఆయన తెలిపారు.

అదేవిధంగా లేక్ డెవలప్మెంట్ విషయంలో యన్ఓసి విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడించినట్టు తెలిపారు.. మంత్రిని కలిసిన వారిలో ఆయనతోపాటు కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు..



## పారిశుద్ధ్య పనుల పరిశీలించిన ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 25 :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను సోమవారం నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర థియేటర్ సమీపంలో, శ్రీ ముత్యాల పోచమ్మ దేవాలయం మరియు మహంకాళి దేవాలయం ప్రాంతాల్లో పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట వెంకటేష్, చంద్‌పాషా, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 25 :**
సంగారెడ్డి జిల్లా : నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ సోదరుడు సంతోష్ కుమారుడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించు శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ




నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి తాలూకా అధ్యక్షులు అంజాగౌడ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు అబ్బు పటేల్, అంబాదాస్, సాయిలు తదితరులు ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ వెహికల్ షోరూమ్‌లో లక్కీడ్రా తిసి విన్నర్ ప్రకటించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి

**- పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 25 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగళ పేట్‌లో గల ముదిరాజ్ భవన్ పక్కన కొండాపూర్ తాండ ఆప్తులు పవన్ నాయక్ నూతనంగా




ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంలో లక్కీ డ్రా ఓపెన్ చేసి విన్నర్ ను ప్రకటించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పిసిఆర్‌తో పాటు బి.రాజు. ఆకాష్ యూత్ కాంగ్రెస్ నాయకులు.అర్జున్ మాజీ ఎంపీటీసీ లు,శ్రీకాంత్.అల్లాబక్షు. విష్ణు రాథోడ్ పవన్ రాథోడ్. శీను. విట్టల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం

**సంస్థాన్ నారాయణపూరం మండలం, వెలుతురు నవంబర్ 25:**
సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో సోమవారం ఘనంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని మహిళా భక్తులచే నిర్వహిచారు.



మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో చివరి సోమవారం రోజున శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆలయ ప్రాంగ ణంలో శివ నామాలతో మార్మోగింది అనంతరం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్, ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం,కోశాధికారి ఏలే నర సింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య,గంజి రాములు, పున్న విజయ్ కుమార్ మాకం రామకృష్ణ, సురపల్లి రాములు మాకం శ్రీనివాస్, కర్నాటి నవీన్ కుమార్, సురపల్లి జవహర్ సింగం భాస్కర్ పద్మశాలి కుల సంఘ పెద్దలు దువ్వ అంజయ్య వంగర రఘు, సోలాపురం వెంకటేశం, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, వెలుతురు నవంబర్ 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం స్థానిక శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు జహీరాబాద్, మొగుడంపల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాలకు చెందిన 7గురు లబ్ధిదారులకు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల 23 వేల రూపాయల విలువ కలిగిన చెక్కులను జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మన్నాపూర్ మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి లతో కలిసి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకొన్న వారిలో 1.హమాలీ కాలనీకి చెందిన లక్ష్మి 15 వేల రూపాయలు 2.అల్లీపూర్ కు చెందిన సల్మా పర్వీన్ కి 60 వేల రూపాయలు 3.సజ్జరావు పెట్‌కి చెందిన రాథోడ్ అన్ని బాయికి 17 వేల రూపాయలు 4.గొప్పంపల్లి గ్రామానికి చెందిన గీతకి 45 వేల రూపాయలు 5.మన్నాపూర్ గ్రామానికి చెందిన రాహుల్ కి 15 వేల రూపాయలు 6.రాయిపల్లి తండాకి చెందిన గంగాకి 60 వేల రూపాయలు 7.విట్టు నాయక్ తండాకి చెందిన చందుకి 10 వేల రూపాయలు యున్నారు. చెక్కులు అందుకొన్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ లకు ధన్యవాదములు తెలిపారు.





## గ్రామంపై రైతులకు అవగాహన కల్పించిన
# మల్లారెడ్డి ఉద్యాన కళాశాల విద్యార్థినులు..

**దిశ నిర్దేశం చేసిన స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 25:**
గ్రామంపై అవగాహన కొరకు పి ఆర్ ఎ (భాగస్వామ్య గ్రామీణ అనుభవ కార్య క్రమం)లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో సోమవారం మల్లారెడ్డి ఉద్యాన కళాశాల విద్యార్థినులు గ్రామం చిత్ర పటం వివిధ రంగులను ఉపయోగించి చిత్రించి గ్రామంలో గల ప్రభుత్వ భవనాలు, మందిరాలు, మజీద్, చర్చ్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, రైతు వేదిక, పాఠశాల, పాలిటెక్నిక్, వాగులు, ఎర్ర నేలలు, రేగడి నేలలు, పాటి మట్టి నేలలు, అక్కడ సాగు అయ్యే పంటలు గ్రామంలో గల సమస్యలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి పటం ద్వారా రైతులకు వివరించారు. గత యాభై ఏళ్ల క్రితం గ్రామం ఏ విధంగా ఉండింది ఇప్పటికీ ఎలాంటి మార్పు వచ్చింది వంటి వివరాలను రైతుల నుండి అడిగి తెలుసుకొన్నారు. వీరు గత నెల రోజుల నుండి వారికి కేటాయించిన రైతు పొలాలకు వెళ్లి సాగు మెలుకువలు నేర్చు కొంటున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమనికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు శైలజ ప్రియాంక, విద్యార్థినులు పూజిత, ప్రీతి, అలేఖ్య, ప్రైసి, స్నేహిత, వైష్ణవి, గ్రామ రైతులు సంజీవ రెడ్డి, వైజ్య నాథ్, భీమ శంకర, జితేందర్, రాములు, మనీష్, బద్రేశ్వర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.





# 2024 ఆగస్టు 1 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

**అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలి పెట్టు గా మారింది**

**మనువాద దళితుల్ని విభజించి ఓటు బ్యాంక్‌గా చూసే కుట్రకు తెర లేపారు**

**తూప్రాన్, వెలుతురు నవంబర్, 25:**
2024 ఆగస్టు 1 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలి పెట్టు గా మారింధని మనువాద దళితుల్ని విభజించి ఓటు బ్యాంక్ గా చూసే కుట్రకు తెర లేపారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. సోమవారం సాయంత్రం తూప్రాన్ చేరుకున్న మాలల మహా పాదయాత్ర తూప్రాన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని అంటరాని కులాలన్నింటిని కలిపి ఒకే సమూహంగా చూపుతూ సామాజిక వివక్షత కోణంలో 341 ఆర్టికల్ లో విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు. నేడు పాదయాత్ర ద్వార ఈ చారిత్రక సత్యాన్ని ప్రజాక్షేత్రంలో నిలపడానికి మాల మహానాడు విస్తృత పర్యటన చేస్తుందన్నారు. న్యాయ వ్యవస్థ రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరమని అన్నారు.

ఒక వర్గం పనికట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుత్రోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తోపాటు అద్దంకి దయాకర్, ఖైరీ రమేష్, సిద్దంతుల కొండబాబు, బత్తుల లింగం, మన్నె బాబురావు, అశోధ భాస్కర్, ధార సత్యం, గోలి సైదులు, కనిగిరి రవి కుమార్, సామల అశోక్ కుమార్, మామిడి వెంకటేష్, ఏర్పుల రాంప్రసాద్, దొంతి రాజు, ప్రవీణ్ కుమార్, మన్నే శ్రీనివాస్, అనిల్ కుమార్, పసుల నర్సింగ్ రావు, మరాఠి రాజు, జోగారి యాదగిరి, అంబేద్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్య లింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్పుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్,దొంతి రాజేశ్వర్, పర్స ప్రభాకర్, చిట్టిమిళ్ల సత్యం, పర్స పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్పుల రామ్ ప్రసాద్, ఎర్పుల బాల్ రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగ రాజు, ప్రసాద్, స్వామి లు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన పిల్లలమర్రి శివాలయాలు

**కన్నుల పండువగా లక్ష పుష్పార్చన**

**కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు తీర్చుకున్న మహిళలు**

**చివరి సోమవారానికి భారీగా తరలివచ్చిన భక్తులు**

**ఎరకేశ్వర స్వామి దేవాలయంలో కోటి వత్తులతో దీపారాధన అనంతరం ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా వాసుదేవ్ వీరవేణి దంపతులు**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 25:**
మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలు భక్తులతో కిటకిటాడుతున్నాయి.కార్తికమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఓం నమః శివాయ, హర హర మహాదేవ శంభోశంకర నామస్మరణతో మార్మోగిన దేవాలయాలు దేవాలయ సన్నిధిలో మహిళలు కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఎరకేశ్వర, నామేశ్వర స్వామి వార్లకు తెల్లవారు జామున రుద్రాభిషేకం చేసి లక్ష పుష్పర్చనను కన్నుల పండువగా చేశారు. ఈ సందర్భంగా స్వామి వార్లను రంగు రంగుల పూలు పండ్లతో అందంగా అలంకరించారు. శివ, అయ్యప్ప దీక్షా స్వాములు శివ నామస్మరణ చేస్తూ భజనలు చేశారు.



ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా వాసుదేవ్ వీరవేణి దంపతులు ఎరకేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోటి వత్తులతో దీపారాధన చేశారు.

# అట్టహాసంగా అనంత కవితోత్సవం

**లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాహితీ వేడుకలు**

**హాజరైన అనంత ఎంపీ , ఎమ్మెల్యే ,జానపద కళ అకాడమీ తొలి చైర్మన్ పలువురు ప్రముఖులు**

**సాహిత్య సంస్థలు సమజాభివృద్ధికి పట్టుగొమ్మలు**

**జానపద కళల అకాడమీ తొలి అధ్యక్షులు : పొట్లూరి హరిక్రిష్ణ**

**ఏటూరునాగారం, వెలుతురు నవంబర్25:**
లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు అనంత కవితోత్సవం జాతీయ శతాధిక కవిసమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ అంబికా ,



ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ , జానపద కళల అకాడమీ తొలి అధ్యక్షులు పొట్లూరి హరిక్రిష్ణ హాజరయ్యారు.అనంత ఎంపీ అంబికా మాట్లాడుతూ కవులు కవయిత్రులు సమాజ దిక్సూచికలుగా ఉన్నారు ఇలాగే మీ ప్రయాణం కొనసాగాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కవిత్వం సమాజ గతిని మార్చే ఆయుధం అని పేర్కొన్నారు. అధ్యక్షలు వడ్డి సుధాకర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాభివృద్ధికి , సమజాభివృద్ధికి లేపాక్షి ఫౌండేషన్ ముందుంటుందని , రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలోనూ సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతిభకు చేయూతనిస్తామని పేర్కొన్నారు. ఈ సంస్థ పుట్టుకలో కమిటీ సభ్యుల సమన్వయం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్న కవులకు , కవయిత్రులకు , గాన కళాకారులకు ఘన సత్కారం చేసి అభినందించారు. ఈకార్యక్రమంలో యువ కవులు అశోక్ , అనిల్ , శ్రీనివాస్ , తిరుపతి జిల్లా అధ్యక్షురాలు ధనాశి ఉషారాణి తదితర రాష్ట్రాల నుండి వచ్చిన ప్రముఖ కవులు పాల్గొన్నారు.



## రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

**అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి : ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్**

**రామగుండం, వెలుతురు, నవంబర్ 25:** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు మేరకు రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామగుండం రైల్వేస్టేషన్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్య, స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులతో కలిసి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, రైల్వేస్టేషన్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఉన్న అండర్ రైల్వే రూమ్‌లు, డార్మెటరీలు, ప్రైవేట్ రూమ్‌లు, ఆ ప్రదేశంలో ఉన్న హొటళ్లను తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే పోలీస్ వారితో మాట్లాడి పాత నేరస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానం ఉంటే వెంటనే రైల్వేపోలీసులు, స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని ఏసీపీ సూచించారు.
ఈ కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి ఆర్ పి ఎఫ్ సీఐ సురేష్, ఎస్ఐ లు సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి నది తీరాన మహాహారతికి ప్రజలు తరలిరావాలి

**- హారతి ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటరమణ.**

**గోదావరిఖని,వెలుతురు, నవంబర్ 25:** గోదావరిఖనిలోని గోదావరినది తీరాన బుధవారం, సాయంత్రం 6గంటలకు మహా హారతి కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని గోదావరి హారతి ఉత్చవకమిటీ సభ్యులు క్యాతం వెంకటరమణ, బ్రాహ్మణసంఘం, అధ్యక్షులు ఓజ్జ వేంకటేశ్వరశర్మ, తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లోసోమవారం, ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరినది తీరాన మహా హారతి కార్యక్రమం14 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు.ప్రభుత్వంనుకూడా గోదావరినది మహా హారతిని అధికారికంగా నిర్వహించాలని కోరడం జరిగిందని తెలిపారు. కార్తీక మాసంలో గత ప్రభుత్వంతోపాటు, ఈ ప్రభుత్వంకూడా




దేవాలయాల ప్రాంగణంలో సాయంత్రం వేళల్లో దీపాలను వెలిగించడం జరుగుతుందని తెలిపారు. నదితీరాన పుట్టిన ప్రజలంతా కార్తీకమాసంలో నదికి హారతిని ఇచ్చి పూజించడం మూలంగా చాలా పుణ్యం వస్తుందని తెలిపారు. బుదవారం గోదావరినది తీరాన జరిగే మహాహారతిని కార్యక్రమాన్ని తిలకించ డానికి, హారతిని ఇవ్వడానికి ప్రజలంతా భారీగా తరలిరావాలని కోరారు. ఈవిలేఖరుల సమావేశంలో గోదావరి నది హారతి ఉత్చవ కమిటీసభ్యులు ఇస్సంపల్లి వెంకన్న, గుండ మంజుల,తాటిపెల్లి వెంకన్న,గజెల్లి వెంకటేశ్వర్లు,వేముల కనకయ్య,వీరేశం,శైలజ,స్రవంతి,మమత, రజిత పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను ఆదుకోండి

**కనీస వేతనాన్ని అమలు చేయించండి**

**హెల్త్ కార్డులు ఇప్పించండి**

**కేంద్రమంత్రికి ఆశా వర్కర్ల వినతి**

**రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ**



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 25:** తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా) న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజున కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రబియా బేగం, దోసపాటి సరితతోపాటు పలువురు నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 18 ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ శిశు మరణాలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అమలు, సర్వే కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కనీస వేతనం అమలుకాక, ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్స చేయించుకునేందుకు అనేక ఆర్ధిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెలసరి వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలయ్యేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు. అట్లాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా 4 సెలవులు ఇవ్వాలని కోరారు. లెప్రసీ, టీబీ కార్యక్రమాలు నిర్వహిస్తే తగిన డబ్బులు చెల్లించేలా సర్క్యులర్ ఇప్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందిం చిన కేంద్ర మంత్రి ఆశావర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభకు పకడ్బందీగా స్థలం ఎంపిక. : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన**

**గ్రూప్ 4 తో పాటు వివిధ పరీక్షలు రిక్రూటైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత**

**ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్**



**పెద్దపల్లి, నవంబర్- 25, (వెలుతురు న్యూస్):** డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగునున్న విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలైన పెద్ద కల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం లో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని అన్నారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.
అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని, నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని, ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి సమాజంలోని ప్రజలు, పెద్దలు, దాతలు ముందుకు రావాలి

**స్థానిక రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జరగాలి : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్**



**మెట్‌పల్లి, వెలుతురు నవంబర్ 25:** మెట్ పల్లి కోదండ రామాలయ అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఎస్సారెస్పీ ప్రాంతంలో నిర్మితమై స్థానిక ప్రజలకు అందుబాటులో కొలువై ఉన్న కోనేటి రాయుడు శ్రీ కోదండ రామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయాల యొక్క అభివృద్ధిని కమిటీని నేడు సోమవారం ఈ, ఈ నారాయణ రెడ్డి అనుమతులతో ప్రకటించారు. ఇట్టి కార్యవర్గంలో తాను అధ్యక్షుడిగా , గౌరవ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, నారాయణరెడ్డి గౌరవ అధ్యక్షులుగా, గౌరవ ప్రత్యేక ఆహ్వానితులుగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , జువ్వాడి నరసింహారావు ఉంటారని తెలిపారు. గత 50 సంవత్సరాల నుంచి ఆచారంగా, పద్ధతిగా వస్తున్న పరంపరలో స్థానిక ఎమ్మెల్యేగా ఆలయ అధ్యక్షునిగా తాను ఉంటానన్నారు, ఆలయ అభివృద్ధి కోసం ఎస్సారెస్పీ అధికారులు, మెట్ పల్లి గ్రామం లోని పెద్దల తో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రజల ఆకాంక్షల మేరకు పునరుద్ధరించు కోవల్సిన అవసరం ఉందన్నారు . ఈ ఆలయం గత కొంతకాలంగా ఎంతోమంది భక్తులకు కోరిన కోరికలకు కొంగుబంగారమై ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిలుతోందన్నారు విశ్వసించారు.
పేరు ప్రతిష్టలకు, రాగద్వేషాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఆలయాలు అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాంటి ప్రశాంతమైన ఆలయాల ప్రాముఖ్యత నేటి సమాజానికి, భక్తులకు అవసరమని సంజయ్ కుమార్ కోరారు. భక్తులకు మెరుగైనటువంటి సేవలు కోసం కొత్త కమిటీ నా ఆధ్వర్యంలో త్వరలోనే సమావేశమై, చర్చించి ఆలయ సాంప్రదాయాలకు, అభివృద్ధికి ప్రతిరూపంగా ఉంటామని సభ్యులతో పాటు నేను ప్రతిజ్ఞ చేస్తానని సంజయ్ కుమార్ అన్నారు.

## భగవద్గీత శ్లోకాల పఠనం చిన్నారులను ఆధ్యాత్మికం వైపుగా, మంచి మార్గం వైపుగా నడిపిస్తుంది



**- గోదావరిఖని వన్ సిఐ ఇంద్రసేనారెడ్డి.**

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 24:** భగవద్గీత శ్లోకాల పఠనం చిన్నారులను అధ్యాత్మికంవైపుగా,మంచి మర్గంవైపుగా నడిపిస్తోందని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రదేనా రెడ్డి తెలిపారు. గీతా జయంతి సందర్భంగా గీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో సోమవారం, గోదావరిఖని, శ్రీకోదండ రామాలయం ఆవరణంలో చిన్నారి విద్యార్థులకు భగవద్గీత కంఠస్థశ్లోకాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ హాజరై చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనంనుండే విద్యా,బుద్ధులు నేర్పుతూ వారి దృష్టిని చెడువైపుగా మరలనీయకుండా భక్తిమార్గంవైపుగా తీసుకువెళ్లడం మంచి ఆలోచన అని అన్నారు. భగవద్గీతలోని శ్లోకాలను పెద్దవారు చదవడంచాలా ఇబ్బందిగా ఉంటుందని అలాంటిది చిన్నారులు చక్కగా భగవద్గీత శ్లోకాలను చదువుతుంటే నమ్మశక్యంగా లేదన్నారు. ప్రధానవక్త జంపన సోమరాజు, మాట్లాడుతూ భగవద్గీత చదవడం మూలంగా మనిషి జీవన విధానాన్ని తెలియజేస్తుందని, గీతలోవేదాలు, పురాణాలు,ఇతిహాసాలు,ఉపనిశత్తులు అన్ని బోదించబడుతాయని ప్రతిఒక్క హిందువు భగవద్గీతను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వేపూరి రాములు గౌడ్, కాస సత్యనారాయణ, బుర్ర శంకర్ గౌడ్ , చెరుకులక్ష్మయ్య,లు వ్యవహరించి విజేతలను ప్రకటించారు. ఈపోటీలో10 పాఠశాలలకు చెందిన చిన్నారులుపాల్గొనగా భగవద్గీతా కంఠస్థ పోటీలో శిశు స్థాయిలో వాసవ్య విద్యాలయం ఫస్ట్,క్లాస్ విద్యార్థినీ సంస్కృతి,ప్రాథమిక స్థాయిలో శ్రీరామ విద్యానికేతన్,4 తరగతి,విద్యార్థినీ శ్రీమయి,మాధ్యమిక స్థాయిలో కృష్ణవేణి హైస్కూల్ 6తరగతి విద్యార్థినీ బి.అక్షర, ఉన్నతస్థాయిలో శ్రీరామ విద్యానికేతన్ 10 తరగతి విద్యార్థినీ సహస్రలు ప్రథమ బహుమతులను సాధించారు.






## మాధారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న : కాట శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం వెలుతురు నవంబర్ 25:**
జిన్నారం మండలం మాదారం గ్రామంలోని కోలన్ అనంతరెడ్డి గార్డెన్స్ లో కోలన్ చంద్రపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేస్తున్న కంచుకట్ల సంపత్ కాంగ్రెస్ నాయకులు

**వెలుతురు గట్టుప్పల మండలం నవంబర్ 25:**
నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం నామాపురం గ్రామానికి చెందిన మద్ది యాదమ్మ బర్త బిక్షమయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ హాస్పిటల్ లో వైద్యం చేసుకున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న పరిష్కారం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి సహాయనిధి



నుండి రూపాయలు 42000/-మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి ద్వారా మంజూరు చేయించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కును ఈరోజు నామపురం గ్రామంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ నామాపురం గ్రామమాజీ సర్పంచ్ చేతుల మీదుగా యాదమ్మకు అందజేశారు . ఈ కార్యక్రమంలో నామాపురం మాజీ మండల ప్రాదేశిక సభ్యులు భీమనపల్లి రాములు అదేవిధంగా నామాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ సురిగి యాదయ్య మాజీ ఉపసర్పంచ్ బీమనపల్లి రాములు కడారి సైదులు యాదమ్మ మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అదేవిధంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్టిజన్లను పర్మినెంట్ చేస్తారా? లేదా?

**వారితో వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తారా?**

**గత ప్రభుత్వం ఆర్టిజన్లను విద్యుత్ సంస్థలో విలీనం చేసిన మాట మరిచారా?**

**తక్షణమే పర్మినెంట్ చేయండి**

**లేనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఉద్యమిస్తాం**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 25:**
విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు 18 ఏళ్లుగా చాలీచాలని వేతనంతో బతుకీడుస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం రోజున కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడంతోపాటు విద్యుత్ సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. "ఏదో ఒకరోజు పర్మినెంట్ అవుతామనే ఆశతో చావలేక బతకలేక బతుకీడుస్తున్నాం. చాలీచాలని జీతంతో ఓవర్ టైం పనిచేస్తున్నాం. ఉద్యోగ భద్రత లేక మానసిక క్షోభను అనుభవిస్తున్నాం. మానవతా ధ్రుక్పథంతో ఆలోచించి మీరైనా సీఎం ద్రుష్టికి తీసుకెళ్లి న్యాయం చేయండి"అని వేడుకున్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదేనన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. అందుకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసి కొత్త ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ను విద్యుత్ సంస్థ తెరపైకి తెచ్చి ఆర్టిజన్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చడం ఎంతవరకు సమంసజమని ప్రశ్నించారు. స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ప్రకారం 8 గంటల డ్యూటీ, వారాంతపు సెలవు ఇవ్వకుండా అదనపు వేతనం చెల్లించకుండా ఓవర్ టైం పనిచేయిస్తూ శ్రమ దోపిడీ చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్టిజన్ల విద్యార్హతల మేరకు రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,వెలుతురు,నవంబర్- 25:**
ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి , సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని



ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు , ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 25 దరఖాస్తు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# "ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు-2024"

## - హుస్నాబాద్ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 25:**
సిద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమ వారం నాడు పర్యటించారు, ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ సర్కిల్ లో ప్రజా పాలన - ప్రజావిజయోత్సవాలు -2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి,సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా అధికారులు , పార్టీ ముఖ్య నేతలు.

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు - 2024 కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చారు, ప్రజా ప్రభుత్వంలో సంవత్సర కాలంగా అమలు చేస్తున్న పథకాలు తదితర అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్న కళాకారుల కృషి అభినందనీయన్నారు.ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు - 2024 హుస్నాబాద్ సభలో

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు దాటిన తరువాత మీ ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పాఠశాలలో కలెక్టర్ కంప్యూటర్ , సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేశారు.సైదాపుర్సుధాకర్ ,హుస్నాబాద్ తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆదేశాలు వచ్చాయని అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు పాటలు,నృత్యాల ద్వారా అవగాహన కల్పించారు.

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు.మీ ఇంటికొచ్చి గ్యారంటీ కార్డ్స్ ఇచ్చాము అవన్నీ అమలు చేస్తామని ప్రభాకర్ పేర్కొన్నారు. సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పమని,రైతుల ఖాతాలో బోనస్ పడుతుందన్నారు.

2 లక్షల వరకు రుణమాఫీ పూర్తైంద ని రుణమాఫీ కానీ వారి కుటుంబ నిర్ధారణ జరుగుతుందన్నారు.

2 లక్షల పైన ఉన్న వారి రుణమాఫీ కూడా అవుతుంది..పైన ఉన్న డబ్బులు చెల్లిస్తే 2 లక్షల వరకు అవుతుందని మంత్రి ప్రభాకర్ అన్నారు.షెడ్యూల్ ప్రకారం 2 లక్షల రుణమాఫీ జరుగుతుంది. అలాగే 10 ఏళ్లలో గురుకుల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వీరి ఆవేదన చూసే 40 శాతం డైట్ & కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు. కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు కడతమన్నారు.ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం 433 కోట్లు కేటాయించింది.. కాలువల నిర్మాణం కోసం మూడు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో భూ సేకరణ జరుగుతుంది అందరూ సహకరించాలని మంత్రి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.పారిశ్రామిక కారిడార్ తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పారిశ్రామిక కారిడార్ కోసం సహకరించాలని మంత్రి కోరారు. త్వరలోనే 150 పడకల ఆసుపత్రికి శంఖుస్థాపన జరుగుతుంద న్నారు.

హుస్నాబాద్ నుండి కరీంనగర్, హుస్నాబాద్ జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందని ప్రభాకర్ తెలిపారు.ఉపాధి అవ కాశాలు మెరుగు పరచడానికి సెట్విన్ కేంద్రాన్నితెచ్చాం. కంప్యూటర్ ,బ్యూటిఫికేశన్ , మోటార్ రిపేర్ తదితర శిక్షణ ఇస్తున్నారు.. అందరూ ఉపయోగించుకోవలన్నారు,

టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తమని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,10 లక్షలఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. సమగ్ర కులగణన సర్వే జరుగుతుంది. అందరూ సమాచారం ఇవ్వండంటూ మంత్రి ప్రభాకర్ కోరారు.ఎవరికేంతో వారికి అంత అనేలా మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పిన విధంగా అందరికీ న్యాయం చేస్తం.

మొదటి సంవత్సరంలోనే ఇంత అభివృద్ధి జరిగింది.. ఇంకా 4 సంవత్సరాలల్లో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు,ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తం.హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుచుతానని మంత్రి ప్రభాకర్ అన్నారు.నన్ను గెలిపించి ఏడాది అవుతుందన్నారు.ఒకసారి సమీక్షా చేసుకోండి.. ఎంత అభివృద్ధి జరిగింది తెలుసుతుందన్నారు.

నా శాఖ కు సంబంధించిన ఆర్టీసీ బస్సు ప్రయాణం,బీసీ గురుకులాలు ఇలా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.మీ ఎమ్మెల్యే గా మంత్రిగా శాసనసభలో బయట మీ గొంతు వినిపిస్తున్నన్నారు, నాకు మరింత బలాన్ని ఇవ్వాలని కోరుతున్నట్లుగా మంత్రి ప్రభాకర్ తెలిపారు.

# నేడు ఖనిలో 75వ భారతరాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 25**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మంగళవారం ఉదయం 9:30 నిమిషాలకు, గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన, 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులుతెలిపారు,, సోమవారం,నాడు మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగయ్య ను తనక్యాంప్ఆఫీసులో కలిసి,భారత రాజ్యాంగదినోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది,, గోదావరిఖని పట్టణంలోని తెలంగాణఅంబేద్కర్ భవన్,లోజరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్,బొంకూరి మధు,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులువైన రాజేష్,,కాంపల్లి సతీష్,మాట్లాడారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాసినరాజ్యాంగ ఫలితంగానే నేడు దేశంలోనిసకలజనులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు,దళిత బహుజన సామాజిక వర్గాలు అనగారిన వర్గాలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా సాంస్కృతికంగా రాజకీయంగా చైతన్యవంతులై ఎదిగాలన్నదే బాబాసాహెబ్ అంబేద్కర్ అంతిమ లక్ష్యమని



తద్వారా రాజ్యాధికార దిశగా నడవాలన్నారు, 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో, నవంబర్ 26వ తేదీ నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన డిసెంబర్ 6 వరకు, భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం,, ఆత్మగౌరవ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు, 26వ తేదీన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరుగుతుందని,
ఈ కార్యక్రమానికి, రామగుండం శాసనసభ్యులు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,ని,రామగుండం,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ ను,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,కాసిపేట లింగయ్య,సోమవారం సత్యనారాయణ, తోపాటు వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల దళిత సంఘాల నాయకులను ,మేధావులను అన్ని వర్గాలవారిని ఆహ్వానించడం జరిగిందని, సకల జనులందరూకుల మతాలకవితంగా పాల్గొని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర కార్యదర్శి,మంతెన లింగయ్య,రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఇరుగుగురాళ్ల కిష్టయ్య,జిల్లా కోకన్వీనర్,గద్దల శశిభూషణ్, రామగుండంమున్సిపల్,కార్పొరేషన్,కన్వీనర్, బూడిదమహేందర్, తెలంగాణఅంబేద్కర్ భవననిర్మాణకమిటీ చారిటబుల్ ట్రస్ట్,వైస్ చైర్మన్,శనిగరపు రామస్వామి, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీఎంప్లాయిస్ వెల్ఫేర్అసోసియేషన్, ప్రధానకార్యదర్శి, ఏకుశ్రీనివాస్,
ఆల్ ఇండియా అంబేద్కర్, యువజన సంఘం, నాయకులు ఎస్,శ్రీనివాస్ పాల్గొన్నారు,

# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

**- కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజుయాదవ్**

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 25:**
యాదవ సంఘం జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేంద్ర నాథ్ యాదవ్ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని. కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజ్ యాదవ్, యాదవ సంఘం జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేంద్రనాథ్ యాదవ్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన సదర్ సయ్యాట ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కార్యక్రమానికి ముందుగా మంచిర్యాల జిల్లా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేముల రమేష్ గోదావరిఖని మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. ఎంతోమంది నిస్సహాయులకు, నిర్భాగ్యులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు పలువురు జీవితాల్లో వెలుగు నిస్తున్నాయని అన్నారు. సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు.



సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్. డాక్టర్ సురభి శ్రీధర్ చేపడుతున్న కార్యక్రమాలకు అభినందనలు తెలుపుతున్నా మని అన్నారు. ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని. సంస్థకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సన్మానం కార్యక్రమనికి హాజరైన ఎమ్మెల్సీ నాగరాజ్ యాదవ్ కు, మహేంద్ర నాథ్ యాదవ్ కు, వెలుగు సంస్థ టీం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము నరసయ్యతో పాటు , రాజు, రమేష్, కుమార్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన వి హెచ్ ఆర్ ఫౌండేషన్

**తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు పెద్దదిక్కైన వాళ్ల హరీష్ రెడ్డి**

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 24:**
రామగుండం నియోజకవర్గ పరిధిలోనిస్థానిక లింగాపూర్, గ్రామంలో, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా, తమ జీవితాన్నికష్టంగా వెళ్లదీస్తున్నధర్మారవుశివాని,శిల్పాని, గ్రామస్తుల సహకారంతో,దాతల భరోసాతోచదువును కొనసాగిస్తూ,నర్సింగ్ విద్యనుపూర్తి చేసి , వరంగల్,లోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగానికి ఎంపికయ్యారు.

ఈక్రమంలో వారిశిక్షణను పూర్తిచేసుకొని ఉద్యోగంలో చేరడానికి మూడునెలల సమయం



పడుతుంది, ఈమూడునెలల కాలం,ప్రైవేటు వసతి గృహంలో ఉంటూ తమశిక్షణకాలాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని దానికి అయ్యే ఖర్చు పెట్టుకునే పరిస్థితుల్లో తాము లేమని,కొంత ఆర్థిక సాయంని అందిస్తే శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగంలో చేరతామని శివాని, శిల్పాని తెలిపారుఇదే విషయమైసాయం కోసం స్థానికుడు నిమ్మరాజులరవి, హెచ్ ఆర్, ఫౌండేషన్ ని సంప్రదించారు,

ఫౌండేషన్ ఫౌండర్ వాళ్ల హరీష్ రెడ్డి, వెంటనే స్పందించి శివాని,శిల్పాని లకు హాస్టల్,ఫీజ్,కు అవసరమైనమొత్తం15000/- రూపాయలను, అందించాలని ఫౌండేషన్,సభ్యులను ఆదేశించారు. వారి ఆదేశానుసారం సోమవారం, హరీష్ రెడ్డి,తల్లిదండ్రులు, వ్యాల్ల అనసూర్య రాంరెడ్డి, ఆమొత్తాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ, విహెచ్ ఆర్, ఫౌండేషన్ సభ్యులు,అలాగే స్థానికులు కాసర్ల మల్లేష్,గంగారపు వెంకటేష్,కాసర్ల రవి పాల్గొన్నారు.



# పాపికొండలు...

## తూర్పు కనుమలలోని దట్టమైన అడవులతో కూడిన ఒక పర్వత శ్రేణి

పాపికొండలు, తూర్పు కనుమలలోని దట్టమైన అడవులతో కూడిన ఒక పర్వత శ్రేణి. ఇవి ఆంధ్రప్రదేశ్ లో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నడుమ ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం నగరానికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోను,

పాపికొండల వద్ద గోదావరి చాలా తక్కువ వెడల్పులో రెండు కొండల మధ్య ప్రవహిస్తూ, ఆ వాతావరణానికి మరింత రమణీయతను తెచ్చి పెడుతుంది.

రాజమహేంద్రవరం నుండి ఇక్కడికి చేసే లాంచీ ప్రయాణం పర్యటకులకు మరచిపోలేని అనుభవం.

పాపికొండల వెనుక భాగానికి పశ్చిమ గోదావరి జిల్లాలో కొయ్యలగూడెం, కన్నాపురం, పోలవరం, శింగన్నపల్లి, వాడపల్లి, ఛీడూరు మీదుగా కొరుటూరుకు ఘాట్ రోడ్డు మార్గం కూడా ఉంది.

పాపికొండల విహార యాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలోని పట్టిసం ద్వీపం నుండి మొదవుతుంది. అక్కడినుండి పోలవరం, గొందూరు పోచమ్మ గండి సిరివాక, కొల్లూరు, పేరంటాలపల్లి మీదుగా సాగుతుంది.

సీతారామయ్యగారి మనవరాలు, అంజి, గోదావరి, గోపి గోపిక గోదావరి వంటి సినిమాలు పాపికొండల పరిసరాల్లోనే తీశారు.

చుట్టూ గోదారమ్మ పరవళ్లు... పచ్చని ప్రకృతి సోయగాలు... కనుచూపు మేర పచ్చటి పర్వత పంక్తులు... గిలిగింతలు పెట్టే చలిగాలులు... కొండల మధ్య మధ్య అందమైన సూర్యో దయం, అంతే అందమైన సూర్యాస్తమయం... రాత్రిళ్లు వెదురు గుడిసెల్లో బస... మధ్యలో క్యాంప్‌ఫైర్... గోదారమ్మ ఒడిలో స్నానం..! ఇవి చాలు పాపికొండల ప్రత్యేకతలు వివరించడానికి! యాంత్రిక జీవనానికి విసిగి వేసారిన జనాలకు చక్కటి ఆహ్లాదాన్ని పంచే పాపికొండల నడుమ పడవ ప్రయాణం అద్భుత జ్ఞాపకాలను మిగుల్చుతోంది.

తూర్పుగోదావరి జిల్లా లోని వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి గ్రామం నుంచి సుమారు మూడు గంటల పాటు గోదావరి నదిలో ప్రయాణం, చుట్టూ చూడచక్కని గిరిజన గ్రామాలు, అందమైన ప్రకృతి నడుమ ఉరుకులు, పరుగుల జీవితానికి



ఒక్కపూట మన మనస్సుని పరవశింపజేస్తుందంటే ఆ ఆనందం మరువలేనిదని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. ఎక్కడో మహారాష్ట్రలోని నాసిక్ వద్ద జన్మించి ఎన్నో ఉపనదులను తనలో కలుపుకుని కూనవరం వద్ద గోదావరి, శబరి నదులలో సంగమమై శ్రీరామగిరి గ్రామం నుంచి లాంచీలో ప్రయాణిస్తే పేరంటాలపల్లికి నుంచి పాపికొండలకు చేరుకోవచ్చు

ముందుగా భోగరాముడు కొలువై ఉన్న శ్రీరామగిరిని కలుపుకొని రహదారి మార్గంలేని ఎన్నో గిరిజన గ్రామాలను అభయారణ్యాలను కలుపుకొని రెండు జిల్లాల సంగమమైన పాపికొండలలతో మిళితమైన పేరంటాలపల్లి గ్రామంలో బాలానంద స్వామి కొలువుతీరిన శ్రీరామకృష్ణ మునివాటంలో శివుడిని దర్శించి పచ్చని ఎత్తయిన కొండలపై నుంచి జాలువారే జలపాతాలను, గుడివెనుక రాళ్ళుంచి పారే నీటి పరవళ్లు, అక్కడి నుండి ఇసుక తిన్నెలను ప్రయాణికులకై భోజన వసతి. పేరంటాలపల్లి విహారయాత్ర, రాష్ట్రంలోని రెండవ భద్రాద్రిగా పేరుపొందిన శ్రీరామగిరి పుణ్యక్షేత్రం వద్ద యాత్రికులకు శ్రీసుందర సీతారాముల వారి దర్శనం కలుగుతుంది.

ఎత్తైన కొండలు గుట్టల మధ్య సుమారు 170 మెట్లు ఎక్కిన తర్వాత కనులు పరవశింపజేసే సుమారు 500 సంవత్సరాల క్రితం మాతంగి మహర్షిచే ప్రతిష్ఠింపబడిన శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ సుందర విగ్రహాలను భక్తులు దర్శిస్తారు. ఆ దేవతామూర్తులను చూడగానే నిజంగా సీతారామ లక్ష్మణ అంజనేయస్వాములను మనం చూస్తున్నట్లు అనుభూతి కలుగుతుంది. ఎత్తయిన కొండలు నుంచి వచ్చే పిల్లగాలులు, మనస్సును పరవశింపచేస్తాయి. పక్కనే ఎత్తైట్కన రెండు పర్వతాలు వాలి, సుగ్రీవుల గుట్టలు భక్తులకు కనువిందు చేస్తాయి.

చుట్టూ ఎత్తయిన కొండలు .. చిక్కని అడవులు... మధ్యలో గోదారమ్మ ఒడిలో మెలికలు తిరుగుతూ జల విహారం చేస్తే... 'చూసే కనులకు మనసుంటే ... ఎటు చూసిన అందమే... ' అన్న పాట గుర్తుకొస్తుంది.పాపి కొండల మధ్య నుంచి లాంచిల్లో ప్రయాణం ఓ అద్భుత అనుభూతి. ఉదయం వెళ్తే సాయంత్రానికి రాజమహేంద్రవరం నగరానికి చేరుకోవచ్చు.

వాలి, సుగ్రీవుల కొండల నుండి మరో పర్లాంగు దూరంలో చొక్కనపల్లి గోదావరి రేవులో ఝటా యువు పక్షి పడిపోయిన గుర్తులు కనిపిస్తుంటాయి. అక్కడే శ్రీరాముడు ఝటాయువుకు పిండ ప్రదానం చేసాడని పురాణాలు వెల్లడిస్తున్నాయి. శ్రీరామగిరి నుంచి బయలుదేరిన లాంచీ రెండు గంటల పాటు గోదావరి తీరాన ఉన్న అమాయక గిరిజనులైన కొండరెడ్ల ప్రజలను పలకరిస్తుంది.

మూడు గంటల పాటు లాంచీ ప్రయాణం అనంతరం రాష్ట్రంలోనే ప్రసిద్ధి పొందిన పాపికొండల సోయగాలు కనపడగానే యాత్రికులు తమను తాము మార్చిపోయి మంత్రముగ్ధులవుతారు. పాపికొండల వద్ద గోదావరి ప్రవాహం చాల ఇరుకుగా ఎంతో లోతుగా ఉంటుంది. శివలింగం అలంకారం, ఆలయం చుట్టూ ఫలవృక్షాలు, పూలమొక్కలు, అమాయక కొండరెడ్ల గిరిజనుల అప్యాయత ఆదరణ నవనాగరిక సమాజానికే తలమానికం.

ఇక్కడ శ్రీరాముని వాకిటం అనేక ఆశ్రమం ఉంది. ఇందులోనే శివాలయం కూడా ఉంది. 1800 శతాబ్దంలో రాజమహేంద్రవరం నుంచి ఒక మునీశ్వరుడు లాంచీపై బయలు దేరి భద్రాచలం వస్తూ పేరంటాలపల్లి వద్ద రాత్రి కావడంతో అక్కడ బస చేశారు. ఆయన కలలో భగవంతుడు కనిపించి ఇక్కడ ఆలయాన్ని నిర్మించమని ఆదేశించడంతో అందుకు అనుగుణంగా ఆయన ఇక్కడే నివాసం ఉండి ఆ ఆలయాన్ని నిర్మించినట్లు ఈ ప్రాంతవాసులు చెబుతారు.

ఈ ప్రాంత గిరిజనులకు విద్యా బుద్ధులు, వైద్య సౌకర్యం కల్పించిన మునిశ్వేరుడిని వారు ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఈ శివాలయంలో కొండలపై నుంచి జలపాతం చుట్టూ పనస, పొక చెక్క వంటి అనేక మొక్కలతో ఆప్రాంతం ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. అక్కడి నుంచి లాం చీలపై మరొక 5 కిలోమీటర్ల దూరం లాంచీపై వెళ్తే పర్యా టకులను పరవశింపజేసే పాపి కొండలు దర్శనమిస్తాయి. భద్రా చలం వద్ద సుమారు రెండు కిలోమీటర్ల వెడల్పు ఉన్న గోదావరి పాపి కొండలు వంపు సొంపులతో చిన్న ఏరులా గోచరిస్తుంది.

ఎత్తయిన కొండల మధ్య వంపులు తిరిగి ప్రవహించే గోదావరిని చూపి పర్యాటకులు పరవశించిపోతారు.

### పాపి కొండలకు రైల్వే స్టేషన్ లేదు

సమీప రైల్వే స్టేషన్ రాజమండ్రి స్టేషన్, ఇది ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన స్టేషన్లలో ఒకటి. దేశం యొక్క వివిధ ప్రాంతాలలో అనేక రైళ్ళు ఉన్నాయి. ఇది విజయవాడ నుండి 150 కిలోమీటర్లు మరియు విశాఖపట్నం నుండి 220 కిలోమీటర్లు.

మీరు ఖమ్మం జిల్లా నుండి ప్రయాణిస్తుంటే, మీరు బస్ లేదా బస్సులను కోట చేరుకోవచ్చు. తూర్పు గోదావరి జిల్లా నుండి రాజమండ్రి కి టాక్సీలో చేరవచ్చు. తూర్పు గోదావరి నుండి పాపి కొండల శ్రేణికి 35 కిలోమీటర్ల రహదారి ఉంది.ఎంతో మందికి ఎన్నో తీపి జ్ఞాపకాలు అందించిన పాపికొండల ప్రయాణం కొంత మందికి మర్చి పోలేని చేదు అనుభవాన్ని కూడా మిగిల్చింది.

కొన్ని కారణం వల్ల పాపికొండలు టూర్ని నిలిపివేశారు. కాని మళ్ళీ త్వరలో ప్రారంభించాలని మన మనసారా కోరుకుంటూ... ■

---

## కేశోరాం ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు

### - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 25:** బసంత్,నగర్ కేశోరాం ఫ్యాక్టరీకార్మికులు చేస్తున్నసమ్మెకు బిఆర్ఎస్,మద్దతు కేశోరాం కార్మికులకు బి.ఆర్.ఎస్ పార్టీ అండ ఉంటుంది. కేశోరాం కర్మాగారం పర్మినెంట్ యునియన్ గౌరవ అధ్యక్షుడు, స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ చేతగాని తనం వల్లే కార్మికులకు న్యాయం జరగడం లేదు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హాయంలో తాము ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కార్మికులకు మెరుగైనా బోనోస్ ఇప్పించాం. కాంట్రాక్టు లు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ కార్మికులు హక్కుల సాధన లో అధికార పార్టీ నాయకులకు లేదు.



తొందరగా కార్మికులకు 52 వేల బోనోస్ లు ఫ్యాక్టరీ చెల్లించాలి. లేదంటే బిఆర్ఎస్ తరపున కార్మికుల పక్షాన పోరాటాతమని హెచ్చరిస్తున్నాం. ఎమ్మెల్యేఅసమర్థత మూలన, పర్మినేంట్ కార్మికయ్యునియన్ అధ్యక్షుడుదొంగ నిరహరదీక్ష చేస్తూ కాలయాపన చేసాడు.యాజ మాన్యంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని చర్చించుకుంటున్నారు.

సమ్మెతీవ్రరూపం దాల్చకముందే ఎమ్మెల్యే,వెంటనే కార్మికులకుబోనస్ ఇప్పించాలిజాప్యం జరిగితేజరిగే పరిణామాలకు ఎమ్మెల్యే,ప్రభుత్వం బాధ్యత వహించాలి.

---

## కేశోరంసిమెంట్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభం

### కాంట్రాక్టు కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలి, కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడుకౌశిక హరి

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 24:** బసంత్ నగర్ కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీలో సోమవారంనుండి కాంట్రాక్టుకార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. బసంత నగర్ కేశోరం కర్మాగార యాజమాన్యంబోనస్ చెల్లింపులోనిర్లక్ష్యం వహిస్తున్నతీరును ఎండగడుతూ కాంట్రాక్ట్,కార్మిక సంఘంఅధ్యక్షులు కౌశికహరిఆధ్వర్యంలో సోమవారంఉదయం షిఫ్ట్ నుంచి విధులు బహిష్కరించిప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి కాంట్రాక్టు కార్మికులు నిరసన వ్యక్తంచేస్తున్నారు.గత ఐదురోజులుగా యాజమాన్యానికి నోటీసు ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అంచలంచలుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ యాజమాన్య దిగి రాకపోవడంతో సోమవారంకౌశిక హరి పిలుపులోభాగంగా నిరవధిక సమ్మె కొనసాగుతుంది. కాంట్రాక్టుకార్మికులతో కలిసి ఈసమ్మెలో పాల్గొన్నకౌశిక హరి మాట్లాడుతూకేశోరాం యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు గతనెలరోజులుగా కార్మికులకు చెల్లించాల్సిన 46,800



రూపాయలబోనస్ చెల్లించకుండా మభ్యపెడుతుందని ఆరోపించారు. బోనస్ చెల్లింపుకోసం కాంట్రాక్టు కార్మికులు గత వారంరోజులుగా నల్లబ్యాడ్జీలుధరించి, టూల్ డౌన్,చేసి విధులకుహాజరవుతూ నిరసనచేస్తున్న యాజమాన్యం పట్టించుకోకపోవడంతో సోమవారం, నుండి నిరవధికసమ్మెకు దిగడంజరిగిందని తెలిపారు. యాజమాన్యం దిగివచ్చికాంట్రాక్టు కార్మికులకుపెరిగిన ధరలప్రకారం52,100 బోనస్,చెల్లించేవరకు పోరాటంఆపమని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో కాంట్రాక్టుకార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిమాదాస శ్రీనివాస్,తోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్

**హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు):** ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహిస్తామని ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 29 నవంబర్, 2009న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే అన్నారు. తెలంగాణ ఉద్యమ గతిని దీక్షా దివస్ మార్చేసింది. తెలంగాణ సమాజం యావత్తు కేసీఆర్ వెంట నిలవడంతో..కేంద్రం మెడలు వంచి చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా దీక్షా దీవస్ స్ఫూర్తిని, అమరుల త్యాగాలని, జ్ఞాపకాలను, పోరాటాలను గుర్తించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశాల మేరకు ప్రపంచ దేశాలలో దీక్ష దివస్‌ని జరపాలని మహేష్ బిగాల పిలుపునిచ్చారు. అలాగే ఈరోజు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా మహేష్ బిగాల కలిశారు. రాబోయే రోజుల్లో పార్టీ పరంగా బలోపేతం చేయడం, వివిధ విషయాలపై చర్చించారు.

## బ్యాగులు గుర్తించిన అధికారులకు షాక్..

### ప్రయాణికుల వద్ద విష సర్పాలు

**హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు):** శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులను చెక్ చేసిన అధికారులు షాక్‌కు గురయ్యారు. ఎయిర్ పోర్టులో పాములు పట్టుబడటంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సోమవారం ఉదయం బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విమాన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు.



ఈ క్రమంలో ఇద్దరు మహిళల వద్ద విష సర్పాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బ్యాంకాక్ నుంచి పాములు తీసుకొస్తున్న వారిని సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారని అనుమానం వ్యక్తమవుతున్నది. వారిద్దరు పథకం ప్రకారంమే పాములను తీసుకొచ్చారా అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

**హైదరాబాద్, నవంబర్ 25 (వెలుతురు):**
లగచర్లలో దళిత, గిరిజన రైతులపై రాష్ట్ర ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ధర్నా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ రోడ్డుమార్గాన మానుకోటకు బయల్దేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తగూడెం ఎక్స్ రోడ్స్ వద్ద మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఈ నెల 21న మహాధర్నా నిర్వహించాలని పార్టీ తలపెట్టినా, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులపై ఒత్తిడి తెచ్చి అనుమతి నిరాకరించేలా చేసింది. దీంతో జిల్లా నేతలు హైకోర్టును ఆశ్రయించి ఈనెల 25న మహా ధర్నా నిర్వహించేందుకు అనుమతి పొందారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానుండటంతో బీఆర్ఎస్ నాయకులు మానుకోటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ఏర్పాట్లు చేశారు.

## మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ రాజీనామా

**ముంబై, నవంబర్ 25 (వెలుతురు):** ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ తన పదవికి రాజీనామా చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని హైకమాండ్‌కు పంపారు. కాగా శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 288 స్థానాలకు గానూ ఏకంగా.. 233 స్థానాల్లో జయభేరి మోగించింది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి కేవలం 51 చోట్ల మాత్రమే విజయం సాధించింది. ఇక కూటమిలో భాగంగా 101 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. 2021లో నానా పటోల్ మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేసి ఏకంగా 13 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే.

## అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**న్యూఢిల్లీ,నవంబర్ 25 (వెలుతురు):** అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఫిషింగ్ బోట్ నుంచి దాదాపు 5 టన్నుల డ్రగ్స్‌ను ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి అని రక్షణ అధికారులు తెలిపారు. 'అండమాన్ తీరంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. సుమారు 5 టన్నుల డ్రగ్స్‌ను పట్టుకుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి' అని డిఫెన్స్ అధికారి ఒకరు తెలిపారు.




## సైకిల్‌పై పార్లమెంట్‌కు వచ్చిన టీడీపీ ఎంపీ

**అమరావతి, నవంబర్ 25 (వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సోమవారం సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లారు. పసుపు రంగు సైకిల్‌పై పసుపు రంగు అంగీ, తెల్ల దోవతి, తలకు తలపాగా ధరించి ఆయన పార్లమెంటుకు చేరుకున్నారు. అయితే అప్పలనాయుడు ఆ విధంగా పార్లమెంట్ వెళ్లడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం పెరిగిపోతుంది. దట్టంగా పొగమంచు కమ్ముకుని ఉదయం తొమ్మిదింటి వరకు కూడా ఏమీ కనపడని దుస్థితి నెల కొని ఉంది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అప్పలనాయుడు గుర్తుచేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రభుత్వానికి ఆ సందేశం చేరవేసేందుకు అప్పలనాయుడు అలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ తమ వంతుగా బాధ్యత తీసుకోవాలని సూచించారు.



# సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ

**అమరావతి, నవంబర్ 25 (వెలుతురు):** ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును విజయ్‌పాల్ ఆశ్రయించారు. అయితే దీనిపై ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, విజయ్‌పాల్ తరఫు న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వాదనలు విన్న అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం విజయపాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. అసలు కస్టోడియల్ టార్చరే జరగలేదని, అరెస్టు వ్యవహారంతో విజయ్ పాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీంకోర్టు ధర్మాసనానికి సింఘ్వీ తెలిపారు. ఇప్పటివరకూ ఏ కోర్టూ రఘురామను టార్చర్ చేసినట్లు ధృవీకరించలేదని ఆయన చెప్పారు. రఘురామ అరెస్టు కావడంతో సుప్రీంకోర్టే బెయిల్ ఇచ్చి





అతన్ని ఆర్మీ ఆస్పత్రికి చికిత్స కోసం పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి వైద్య నివేదిక కూడా ఇచ్చిందని, దానిలో స్పష్టంగా అన్ని అంశాలూ ఉన్నాయని లూథ్ర తెలిపారు. 2021 నుంచి ఇప్పటి వరకూ ఒక్కరోజూ రఘురామకృష్ణరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీంకోర్టుకు ఆయన తరఫు న్యాయవాది సుయోధన్ చెప్పారు. ఆర్ఆర్ఆర్‌ను మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టినప్పుడు ఆయన కాళ్లకైన గాయాలను న్యాయాధికారికి చూపగా... ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సుయోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లోనే ఉందని రఘురామ న్యాయవాది చెప్పారు.

మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా.. మేజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా? అంటూ విజయ్ పాల్ న్యాయవాది సింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయ్‌పాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# ప్రైవేట్ రంగంలో ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణ నిర్వహణ ఇక సులభతరం

### టోల్ వసూలుతో నిర్వహణా భారం
### ఎపిలో ప్రయోగాత్మక అమలుకు నిర్ణయం

**అమరావతి,నవంబర్25(వెలుతురు):**
తెలుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పబ్లిక్,ప్రైవేటు పార్టనర్ షిప్ గురించి ఇటీవలి కాలంలో బాగా ఫోకస్ పెడుతున్నారు. శీఘ్రగతిన అభివృద్ధితో పాటు,ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ మోడల్ కొన్ని విభాగాల్లో అమలు చేస్తున్నారు. జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో రోడ్ల నిర్వహణను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నారు. వారు టోల్ ఫీజు వసూలు చేసుకుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రోడ్లపైన పైలట్ ప్రాజెక్టుగా టోల్‌గేట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు అసెంబ్లీలో చెప్పారు. ఈ క్రమంలో చంద్రబాబునాయుడు ఏపీలో అభివృద్ధి పనులకు ఈ మోడల్ అనుసరించాలనుకుంటున్నారు. అంటే రోడ్లను ప్రైవేటు కంపెనీలతో వేయిస్తారు. ప్రజల నుంచి టోల్ వసూలు చేస్తారు. ఇప్పటి వరకూ జాతీయ రహదారుల్లో ఈ విధానం ఉంది. ఇప్పుడు రాష్ట్ర రహదారులకూ తీసుకు వస్తారు. అలాగే గోదావరి నీటిని బనకచర్ల వరకూ తీసుకెళ్లేందుకూ ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు రూ. 70వేల కోట్లు ఖర్చవుతాయి. అంటే ఆ డబ్బులూ ప్రజలు కట్టాల్సిందే. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర,జాతీయ రహదారులకు వెళ్లే మార్గాల్లో టోల్‌గేట్లు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు సిఎం తెలిపారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు తానే పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల అభివృద్ధి ప్రతిపాదన చేశానని అప్పట్లో తనను అందరూ వ్యతిరేకించారని, కానీఇప్పుడు దేశ వ్యాప్తంగా నాలుగు, ఆరు, ఎనిమిది, 14 లైన్ల




జాతీయ రహదారులు కూడా వచ్చాయన గుర్తు చేసుకున్నారు. గోదావరి నీటిని పెన్నాకు తరలించడానికి నదుల అనుసంధాన ప్రాజెక్టును చంద్రబాబు పరిశీలిస్తున్నారు. కృష్ణా నదికి తరలించిన గోదావరి మిగులు జలాలను ప్రకాశం బ్యారేజీ సమీపంలోని వైకుంఠపురం కు తరలిస్తారు. అక్కడ ప్రకాశం బ్యారేజీ తరహాలో బ్యారేజీ నిర్మిస్తారు. అక్కడి నుంచి బొల్లాపల్లికి తరలించేలా ప్రణాళిక రూపొందించారు. బొల్లాపల్లి రిజర్వాయరు నుంచి నల్లమల మీదుగా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు గోదావరి జలాలను తరలించేలా జల వనరుల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ పథకాన్ని అమలు చేయడం వల్ల 22 టీఎంసీలను వెలిగొండ ప్రాజెక్టుకు సరఫరా చేయవచ్చని చెబుతున్నారు. ఇక బనకచర్ల కాంప్లెక్స్ నుంచి తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు 140 టీఎంసీలను తరలించవచ్చని భావిస్తున్నారు. మొత్తంగా బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు 180 టీఎంసీల గోదావరి జలాలను తరలించే వీలుంది. ఈ ప్రాజెక్టు చేపట్టాలంటే రూ.70 వేల కోట్లు కావాలి. అంత మొత్తం ప్రభుత్వం వద్ద ఉండదు. అందుకే చంద్రబాబు ఖఖఖ మోడల్ గురించి ఆలోచిస్తున్నారు. రోడ్లు, ప్రాజెక్టులు ప్రైవేటు, ప్రభుత్వ పార్టనర్ షిప్‌లో ప్రాజెక్టుల్ని నిర్మిస్తారు. ఆ ప్రాజెక్టు ద్వారా ఆయా కంపెనీలు ఆదాయం సంపాదించుకునే మార్గాలు చూపిస్తారు. టోల్ వసూలు చేస్తారా నీటి తీరువా వసూలు చేస్తారా మరొకటా అన్నది తర్వాత. రైతుల పంటలకు కావాల్సినంత నీరు సదుపాయం వస్తే.. అంత కంటే కావాల్సిందేమీ ఉండదని అంచనా వేస్తున్నారు. ఖఖఖ విధానంతో ఏపీని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు ఎన్నికలకు ముందు నుంచీ చెబుతున్నారు . ప్రజల ఆదాయాలను పెంచితే వారు ఈ విధానం ద్వారా మేలు జరిగితే ఎంతో కొంత పన్నులు కట్టేందుకు సిద్ధంగా ఉంటారు. మేలు జరగకపోతే మాత్రం ప్రజా వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది.

### ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు
# తొలిగింపు పిటిషన్ కొట్టివేత

### రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

**న్యూఢిల్లీ,నవంబర్25(వెలుతురు):**
రాజ్యాంగ ప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలైన పిటిషన్లను తాజాగా కొట్టివేసింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖల య్యాయి. ఆ పదాలనుతొలగించాలని కోరుతూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేశారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చే జరగలేదని వారు వాదించారు. ఎమర్జెన్సీ (1975-77) సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధ తను వారు ప్రశ్నించారు. ఈ పిటిషన్లపై పలు వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 22న తీర్పు రిజర్వ్ చేసి, తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేసింది. ఈ పదాలకు వివిధ వివరణలున్నాయని.. వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయ పడింది. 'సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మీరు దీనిని మరో రకంగా చూడకూడదు. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుంది.

### అదానీ నుంచి జగన్‌కు లంచం
### విచారణపై ఇడి ముందుకు రాదా: సిపిఎం

**విజయవాడ,నవంబర్25(వెలుతురు):** అదానీ గ్రూప్ నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణలపై వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఈడీ ఎందుకు ప్రశ్నించడం లేదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ప్రశ్నించారు. అదానీ విద్యుత్ ఒప్పందాల్లో ముడుపుల వ్యవహారం అతిపెద్ద కుంభకోణం అన్నారు. అదానీతో జగన్ కుమ్మక్కై ప్రజలపై భారం మోపేలా చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సీఎం చంద్రబాబును రాఘవులు కోరారు. పార్టీ నేతలు ఎంఏ బేబీ, వి.శ్రీనివాసరావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐని ప్రయోగించే ప్రధాని నరేంద్ర మోదీ.. జగన్‌ను ఎందుకు వదిలేశారని రాఘవులు నిలదీశారు. అదానీ, జగన్ కుమ్మక్కు వ్యవహారాలపై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు సమావేశాల్లో చర్చించి జేపీసీతో విచారణ జరిపించాలన్నారు.



### వేములవాడ రాజన్నకు
# పోటెత్తిన భక్తులు

**వేములవాడ, నవంబర్ 25 (వెలుతురు):**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాజన్న సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బారులు తీరడంతో గర్భాలయంలో ఆర్జిత, అన్న పూజల సేవలను అధికారులు రద్దు చేశారు. స్వామివారి దర్శనానికి 3 గంటలకుపైగా సమయం పడుతున్నది. భద్రాచలంలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. నదిలో కార్తిక దీపాలు వదిలారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకున్న భక్తులు.. కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. గరళకంఠుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కాగా, నవంబర్ 2న ప్రారంభమైన కార్మిక మాత్రం ఈ వారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కార్మిక మాస చివరి సోమ వారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలి వచ్చారు.

# అర్ధరాత్రి అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి

### జగన్ -అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి
### సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ

**అమరావతి, నవంబర్ 25 (వెలుతురు):**
మాజీ సీఎం జగన్ అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె బహిరంగ లేఖ రాశారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమని.. ఈ అక్రమ ఒప్పందాలతో 25 ఏళ్ల పాటు పాటు ప్రజలపై రూ.లక్షన్నర కోట్ల భారం పడుతుందని అన్నారు. 'విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ఈ విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపించాయి. జగన్ ఏపీ పరువును తీశారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. అదానీ దగ్గర నుంచి గుజరాత్ యూనిట్ ధర రూ.1.99 పైసలకు కొంటుంటే, ఏపీ మాత్రం యూనిట్ ధర రూ.2.49 పైసలుగా అగ్రిమెంట్ చేసుకున్నారు.' అని షర్మిల మండిపడ్డారు.

అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు మొత్తం సీఎంవో నుంచే నడిచాయని.. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి ఒప్పుకొన్నట్లు షర్మిల చెప్పారు. 'ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కూడా ఎలాంటి ప్రజాభిప్రాయం సేకరించకుండా, అదే కంపెనీ ఇతర రాష్ట్రాల్లో చేసుకున్న ఒప్పందాలను పరిశీలించకుండా వెంటనే ఆమోద ముద్ర వేశారు.




అర్ధరాత్రి హడావుడిగా చేసిన అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి. అత్యవసరంగా సోలార్ పవర్‌ను కొనాల్సిన అవసరం ఏమొచ్చిందో, నిజానిజాలు ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలియాలి. అదానీతో ఒప్పందాల రద్దుతో పాటు కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. అలాగే 2019 నుంచి 2024 మధ్య అదానీతో జరిగిన ఒప్పందాల మీద పూర్తిగా విచారణ జరగాలి.' అని లేఖలో ప్రస్తావించారు. 'మన దేశం, రాష్ట్రం పరువు తీసేలా అంతర్జాతీయ మార్కెట్‌లో చర్చల మీద చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా మీ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. ముడుపుల అంశంలో కనీసం మీరు నోరు విప్పడం లేదు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ ప్రాజెక్టుతో పాటూ, రోప్‌వే నిర్మాణం, బీచ్ శాండ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు, కొత్తగా సోలార్, హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టేందుకు సన్నాహాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం గారిని డిమాండ్ చేస్తున్నాం. ముడుపుల వ్యవహారంలో అదానీ కంపెనీ చేసే కుట్ర ఏంటో తేటతెల్లం అయ్యింది. అమెరికా దర్యాప్తు సంస్థల ద్వారా అసలు విషయం బయటపడ్డాక మళ్లీ మీరు కూడా ఆ కంపెనీతోనే ముందుకువెళ్తారా లేక రాష్ట్రంలో అదానీ గ్రూప్స్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడతారా తేల్చుకోవాలి. గంగవరం పోర్టు అదానీకి అమ్మడంపైనా విచారణ జరగాలి. గంగవరం పోర్టు తక్కువ ధరకు కట్టబెట్టడం వెనుక దాగి ఉన్న మర్మమేంటో కూటమి ప్రభుత్వం బయటపెట్టాలి. 2008న అప్పటి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం గంగవరం పోర్ట్ తిరిగి ప్రభుత్వపరం అయ్యేలా చర్యలు చేపట్టాలి.' అని లేఖలో పేర్కొన్నారు.



# నేనంటే తనకు అస్సలు పడదు - అషికా రంగనాథ్

?

అందం, అభినయ సామర్థ్యం రెండూ దండిగా ఉన్న కథానాయిక అషికా రంగనాథ్. కలిసొచ్చే అదృష్టం కోసం కళ్లలో దీపాలు పెట్టుకొని మరీ ఎదురు చూస్తున్నది ఈ కన్నడ కస్తూరి. సిద్ధార్థ్‌కి జోడీగా ఈ అందాలభామ నటించిన 'మిస్ యు' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో సామ్యూల్ నిర్మించిన ఈ చిత్రంపై అషికా ఎంతో ఆశ పెట్టుకున్నది. ఇటీవల ఈ సినిమా గురించి తను మాట్లాడుతూ 'ఇందులో నా పేరు సుబ్బులక్ష్మి. సిద్ధార్థ్ పేరు వాసుదేవ్. నేనంటే తనకు అస్సలు పడదు. కానీ.. అనుకోకుండా నా ప్రేమలో పడిపోతాడు. కారణం ఏంటో తెరపైనే చూడాలి.' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్. ఇంకా మాట్లాడుతూ 'నేను ఎలాంటి పాత్రలనైతే ఇష్టపడతానో.. అలాంటి పాత్ర సుబ్బులక్ష్మి. తను ఇన్నోసెంట్. పక్కా ట్రెడిషనల్.

ఓ విధంగా ఇది సుబ్బులక్ష్మి కథే. ఇంతటి మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు రాజశేఖర్‌కీ, హీరో సిద్ధార్థ్‌కీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని తెలిపింది అషికా.



# లేట్ విషయంలో నేనేం చేయలేను - దేవీశ్రీ ప్రసాద్

సినీ ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. కొన్ని కాంబోల్లో సినిమా వస్తుందంటే చాలు బాక్సాఫీస్ రికార్డుల గురించే అంతటా చర్చ నడుస్తుంటుంది. అలాంటి జాబితాలో టాప్‌లో ఉంటుంది మైత్రీ మూవీ మేకర్స్-సుకుమార్-దేవీ శ్రీ ప్రసాద్ కాంబినేషన్. ఈ ముగ్గురి కాంపౌండ్ నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే పుష్ప 2 ది రూల్ సినిమా విషయంలో మాత్రం వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయని టాక్ నెట్టింట వినిపిస్తూనే ఉంది. దీనిక్కారణం ఈ సారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో డీఎస్పీతోపాటు మరికొందరు సంగీత దర్శకులకు ఇవ్వడమనేది అంతటా నడుస్తున్న చర్చ. ఈ విషయం నిజమేనని పుష్ప 2 ది రూల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో మరోసారి తేలిపోయింది. ఈవెంట్‌కు దేవి శ్రీ ప్రసాద్ కాస్త ఆలస్యంగా వచ్చాడు. ఈ విషయాన్ని నిర్మాతల్లో ఒకరైన నవీన్ యేర్నేని డీఎస్పీని అడిగారు. దీంతో స్టేజ్‌పైనే తన సహనాన్ని నవ్వుతూ బయటపెట్టేశాడు దేవీ శ్రీ ప్రసాద్. పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తనను అంటూనే ఉంటారని,. ఇప్పుడు కూడా ఫంక్షన్‌కు ఆలస్యంగా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తనేనేం చేయమంటారని తనదైన స్టైల్‌లో చురకలంటించాడు డీఎస్పీ. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదన్నాడు దేవీ శ్రీ ప్రసాద్. టైంకు పాట ఇవ్వలేదు.. టైంకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇవ్వలేదు. టైంకు ప్రోగ్రామ్ రాలేదని ఎక్కువ కంప్లైట్స్ చేస్తూ ఉన్నాయి. మీకు నా మీద ప్రేమ ఉంది. ఆ ప్రేమ ఉన్నప్పుడు కంప్లైంట్స్ కూడా ఉంటాయన్నాడు డీఎస్పీ. పుష్ప 2 డిసెంబర్ 5న విడుదలవుతున్న నేపథ్యంలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పూర్తి కాలేదని.. సుకుమార్ అండ్ టీం అదనంగా ఎస్ థమన్, అజనీష్ లోక్‌నాథ్, శ్యామ్ సీఎస్‌ను తీసుకోవడం డీఎస్పీకి నచ్చలేదని నెటిజన్లు, మూవీ లవర్స్ చర్చించుకుంటున్నారు. మరి సినిమా విడుదల నేపథ్యంలో ఎలాంటి ప్రభావం పడకుండా డీఎస్పీ, నిర్మాతలు రాజీకి వస్తారా..? అనేది చూడాలి.



# మాజీ ప్రేయసితో వెంకటేష్ డ్యుయట్

వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా జనవరి 14న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం వెంకటేశ్, ఆయనకు ఎక్స్ గర్ల్ ఫ్రెండ్‌గా నటిస్తున్న మీనాక్షి చౌదరిలపై ఓ అందమైన పాటను దర్శకుడు అనిల్ రావిపూడి చిత్రీకరించే పనిలో ఉన్నారు. డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన లొకేషన్స్‌లో ఈ పాట చిత్రకరణ జరుగుతున్నది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో ఈ ఒక్క పాటను మాత్రమే చిత్రీకరిస్తామని, త్వరలోనే మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెడతామని చిత్ర సమర్పకులు దిల్‌రాజు తెలిపారు. ఐశ్వర్య రాజేష్ మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, వీటీ గణేశ్, మురళీధర్‌గౌడ్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, నిర్మాత: శిరీష్, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్.

# వర్మ ఫోన్ స్విచ్ఛాఫ్

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించిన మేరకు నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు వర్మ. దీంతో



రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

# హిందీలో ఎన్‌టీఆర్‌కు రెండో సినిమా



జూనియర్ ఎన్టీఆర్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే తారక్ మరో హిందీ సినిమాకు సంతకం చేశాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో తారక్ మరో భారీ సినిమా కోసం చర్చలు జరుపుతున్నాడని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథ తారక్‌కు నచ్చిందట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే 2025 చివరలో ఈ సినిమా లాంచ్ కాబోతుందట. ప్రస్తుతానికి ఆ డైరెక్టర్ ఎవరనేది సస్పెన్స్ నెలకొంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ తరచూ స్టార్ యాక్టర్లలో మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిసిందే. మరి ఎన్టీఆర్ కూడా ఇలాంటి అగ్రిమెంట్‌కు సంతకం ఏమైనా చేశాడా..? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఏదేమైనా తారక్ త్వరలో హిందీలో రెండో సినిమాకు సైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడన్నది మాత్రం నిజమేనని తాజా వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఆర్‌ఆర్‌ఆర్‌తో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకున్న తారక్ ఇక హిందీలో కూడా తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది.



# తననెవరో అందరికీ తెలుసు..

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ -రష్మిక మందన్నా. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు,కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే..



# భక్తకన్నప్ప రిలీజ్ అప్పుడే...?

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. లార్డ్ శివ అపర భక్తుడు కన్నప్ప చిత్రాన్ని 2025 ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభాస్-మారుతి కాంబినేషన్‌లో వస్తోన్న రాజాసాబ్ ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ లెక్కన ఏప్రిల్‌లో రెండు సినిమాల మధ్య పోరు ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. కన్నప్ప నుంచి షేర్ చేసిన తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక-గిలక పాత్ర సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి. కన్నప్పలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com